

ఎంత గొప్పగా జీవించావో నీ చేతులు చెప్పాలి..

ఎంత గొప్పగా మరణించావో ఇతరులు చెప్పాలి

- మహాత్మా గాంధీ


REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com


**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ :
janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 9642067900


సంపుటి : 1 | సంచిక : 116 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (16-10-2022) | పేజీలు : 9


# పవన్ కళ్యాణ్ పర్యటనకు తీవ్ర ఆటంకాలు

- **అనుమతి తీసుకున్నా తగిన బందోబస్తు ఇవ్వని పోలీసులు**
- **పర్యటన సందర్భంగా పవర్ కట్**
- **వీధి దీపాలు సైతం తీసేసిన వైనం**
- **పవన్ కళ్యాణ్ ర్యాలీని మధ్యలో నిలిపేసిన పోలీసులు**
- **ఆంక్షలు దాటుకొని నగర వీధుల్ని ముంచెత్తిన జన ఉప్పెన**
- **కనుచూపు మేర జనప్రవాహంతో నిండిన రహదారులు**




**విశాఖపట్నం, (జనస్వరం) :** ఉత్తరాంధ్ర ప్రజల సమస్యలు విని వారికి అండగా నిలిచే ఉద్దేశంతో ఆదివారం జనవాణి – జనసేన భరోసా కార్యక్రమంలో పాల్గొనడానికి, ఉత్తరాంధ్ర జిల్లాల పార్టీ నాయకుల సమావేశాల నిమిత్తం శనివారం సాయంత్రం విశాఖపట్నంకు చేరుకున్న పవన్ కళ్యాణ్‌కి పార్టీ శ్రేణులు అడుగడుగునా నీరాజనాలు పలికారు. విమానాశ్రయానికి వేలాదిగా తరలి వచ్చిన జనసైనికులు, వీర మహిళలు, పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. పవన్ కళ్యాణ్ రాక నేపథ్యంలో మధ్నాహ్నం నుంచి విమానాశ్రయంలో సందడి వాతావరణం నెలకొంది. ఉత్తరాంధ్ర సంప్రదాయ కళలు అయిన తప్పెటగుళ్ళు, గిరిజన నృత్యం ధింసా, కోలాటాలు, విచిత్ర వేషగాళ్లు, డప్పుల కళాకారులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి తమదైన శైలిలో ఆహ్వానం పలికారు. అనంతరం వేలాది నుంది భారీ ర్యాలీగా కదలిరాగా బస చేయనున్న నోవాటెల్ హోటల్‌కి బయలుదేరారు. విమానాశ్రయంలో పోలీసులు తగు భద్రత ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టకుపోవడంతో ప్రాంగణం నుంచి బయటకు రావడానికి సుమారు 40 నిమిషాల సమయం పట్టింది. ఆ సమయంలో తన కోసం వచ్చిన ప్రతి ఒక్కరికీ అభివాదం చేస్తూ, ఆహ్వానం పలికిన కళాకారులకు స్వయంగా కరచాలనం చేస్తూ అందరినీ ఉత్సాహ పరిచారు...


**సెల్ఫీల హోరు**

విమానాశ్రయంలో ఓ అభిమాని తన మొబైల్ పవన్ కళ్యాణ్‌కి అందచేసి తనతో పాటు సాటి జనసైనికులతో సెల్ఫీ దిగాలని కోరారు. అతని కోరిక మేరకు పవన్ కళ్యాణ్ కూడా అతని మొబైల్ లో స్వయంగా సెల్ఫీ దిగారు. ఆ తర్వాత చాలా మంది. సెల్ఫీ కోసం తమ మొబైల్స్ పవన్ కళ్యాణ్‌కి ఇచ్చేందుకు ఎగబడ్డారు. ఏ ఒక్కరినీ నిరుత్సాహపరచకుండా ఓపికగా ఆయన అందరి మొబైల్స్ తీసుకుని సెల్ఫీలు దిగారు. ఇక విమానాశ్రయం బయట జనసేన శ్రేణులు పెద్ద ఎత్తున పూల వర్షంతో స్వాగతం. పలికారు. కిక్కిరిసిన జనసమూహాన్ని దాటుకుంటూ పవన్ కళ్యాణ్ ప్రధాన రహదారి మీదకు చేరుకునే సమయానికి వెలుతురు మందగించింది. అయితే అప్పటికే బయట మరో జనప్రవాహం ఆయనకు స్వాగతం పలికేందుకు సిద్ధంగా ఉంది. పోలీసులు వారిని రహదారికి ఒక వైపు మళ్లించడం గాని, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు గాని చేపట్టకపోవడంతో ఒక్కో అడుగు కదలడం కష్టంగా ఎన్ఏడీ, కంచరపాలెం, తాటిచెట్లపాలెం, తెలుగు తల్లి ఫ్లై ఓవర్.. ఇలా ప్రతి కూడలిలో వేల సంఖ్యలో ప్రజలు, జనసైనికులు, మహిళలు పవన్ కళ్యాణ్‌తో కలసి అడుగులు వేసేం దుకు సిద్ధంగా ఉండడంతో.. ఒక దశలో వాహన శ్రేణి ముందుకు కదలడం కష్టంగా మారింది. ఎన్ఏడీ ఫ్లై ఓవర్ నుంచి వెనక్కి చూస్తే పవన్ కళ్యాణ్ వాహనం నుంచి ఎయిర్ పోర్టు వరకు రహదారి మొత్తం ఆయన కోసం వచ్చిన జనప్రవాహంతో నిండి, జనసేన జెండాలు రెపరెపలాడుతూ కనబడ్డాయి. ప్రతి అడుగులో పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ జనసైనికులు విశాఖ ప్రజలకు జన సేనాని రాకను తెలియ చెప్పారు. రహదారికి ఇరువైపులా మహిళలు హారతులు పట్టేందుకు పోటీ పడ్డారు. విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలు పవన్ కళ్యాణ్‌కి స్వాగతం పలికిందుకు రోడ్ల మీదకు వచ్చారు. ర్యాలీ ఆలస్యం అయి నా ఏ ఒక్కరినీ నిరాశ పర్చుకుండా ఓపికగా వాహనపై నిలబడి ప్రతి ఒక్కరికీ అభివాదం చేస్తూ ముందుకు సాగారు. విమానాశ్రయం నుంచి తెలుగుతల్లి ఫ్లై ఓవర్ వరకు ర్యాలీ చేరుకోవడానికి నాలుగు గంటల సమయం పట్టింది.

**వీధి లైట్లు బంద్**

పవన్ కళ్యాణ్ పర్యటన.. భారీ ర్యాలీకి వేలాది మంది తరలివచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం తన అక్కసు పవర్ కట్ రూపంలో వెళ్లగక్కింది. విమానాశ్రయం నుంచి బయటకు వచ్చే సమయానికే వెలుతురు మందగించగా.. మీడియా కవరేజ్ రాకుండా విశాఖలో విద్యుత్ కోతతో పాటు నిత్యం దేదీప్యమానంగా వెలిగి వీధి దీపాలను సైతం వెలగకుండా జాగ్రత్తలు తీసుకుంది. ఎన్ఏడీ దాటిన తర్వాత నుంచి పోలీసుల ఓవరాక్షన్ కొంత సమయం చీకట్లోనే పవన్ కళ్యాణ్ ర్యాలీ సాగింది. ఆ తర్వాత మీడియా వాహనంలో జనరేటర్ సాయంతో ఎల్ఎస్ఈడీ లైట్ల వెలుతురు ర్యాలీకి ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి ప్రభుత్వం పోలీస్ పవర్ ఉపయోగించడం మొదలు పెట్టింది. లైటింగ్ తో ఉన్న మీడియా వాహనాన్ని పవన్ కళ్యాణ్ వాహనం నుంచి దూరంగా తీసుకువెళ్లడం.. ఉద్దేశపూర్వకంగా ఓ సీఐ స్థాయి అధికారి. – మీడియా వాహనంలో డ్రైవర్ దగ్గర కూర్చుని పవన్ కళ్యాణ్ ప్రజలకు కనబడకుండా జాగ్రత్త పడడం వంటి చర్యలు తీసుకున్నారు. పోలీసుల తీరు పట్ల జనసేన నేతలు ఒక దశలో నిరసన వ్యక్తం చేశారు. డీసీపీ సుమిత్ సునీల్ గరుడ, పార్టీ అధ్యకులు పవన్ కళ్యాణ్‌ని ప్రజలకు అభివాదం చేయకుండా ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేశారు. జనప్రవాహం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఉండడంతో పదే పదే వాహనం నుంచి బయటకు రావడానికి వీల్లేదంటూ పవన్ కళ్యాణ్ మీద ఒత్తిడి తీసుకురావడం మొదలు పెట్టారు. అప్పటికీ కాన్వాయ్ సజావుగానే సాగుతూ ఉంది. పదే పదే ఎవరి నుంచో ఫోన్ కాల్స్ మాట్లాడుతూ కనిపించిన డీసీపీ., తెలుగుతల్లి ఫ్లై ఓవర్ దగ్గరకు వచ్చిన తర్వాత బయటకు కనబడడానికి వీల్లేదంటూ పవన్ కళ్యాణ్ వాహనం మీద ఎక్కి మరీ ఒత్తిడి చేశారు. అక్కడి నుంచి ర్యాలీ మొత్తాన్ని తప్పించి పవన్ కళ్యాణ్ వాహనాన్ని నేరుగా నోవాటెల్ తీసుకువెళ్లిపోయారు. పోలీసుల తీరు పట్ల విశాఖ ప్రజలు, జనసేన శ్రేణులు తీవ్ర అసహనం వ్యక్తం చేశాయి. పవన్ కళ్యాణ్ రాకకోసం గంటల తరబడి వేచి చూస్తుంటే పోలీసులు అలా తీసుకు వెళ్లిపోవడాన్ని తప్పుబట్టారు. నోవాటెల్ హోటల్ వద్ద పెద్ద ఎత్తున గుమిగూడి నిరసన తెలిపి చేసిన జనసైనికుల మీద లాఠీలు కూడా ఝుళిపించారు. శనివారం పవన్ కళ్యాణ్ పర్యటన సందర్భంగా పోలీసుల ఓవరాక్షన్ సర్వత్రా చర్చనీయాంశమైంది.






## ఎవరి ఒత్తిడితో పోలీసులు పవన్ పర్యటన అడ్డుకున్నారో చెప్పాలి

**- మీడియాతో జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్**

4 లో ...





# వికేంద్రీకరణ.. విరుగుడా..? వినాశనమా..?




## ఎడిటోరియల్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి సమస్యకు మూడు రాజధానుల విధానం విరుగుడా? వినాశనమా? అన్నది కాసేపు కూలంకుషంగా మాట్లాడుకుందాం

ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ఉంటూ, గుడిలాంటి అసెంబ్లీలో అమరావతి రాజధానిగా మాకు ఆమోదయోగ్యమే, మూడు ప్రాంతాల మధ్యన చిచ్చు పెట్టడం, ప్రాంతీయ విభేదాలు సృష్టించడం ఇష్టం లేదని అందుకే జగన్ రెడ్డి తాడేపల్లిలో సొంత ఇల్లు కట్టుకున్నాడు అని చెప్పి, గెలిచాక మూడు రాజధానులు అంటూ మాట మార్చడం శాసన సభను అవమానించినట్లే%ా% శాసన సభ విశిష్టతను, గౌరవాన్ని దెబ్బతీయడమే. అసెంబ్లీలో ఇచ్చిన హామీలే నిలబెట్టుకోకపోతే ఇక విశ్వసనీయత ఎక్కడ ఉంది? పరిపాలన అంటే అసెంబ్లీ, చట్టసభలు, హైకోర్టు, పరిపాలన విభాగాలు ఇవన్నీ కలిపితే దాన్ని ప్రభుత్వం అంటారు. మరి ఈనాడు ఈ మూడింటిని ఏ మూల కామూల విడదీసి పరిపాలన చేస్తామంటే అది హాస్యాస్పదం, తెలివి తక్కువ తనానికి నిదర్శనం..

భారతదేశంలో 29 రాష్ట్రాలు, 7 కేంద్ర పాలిత ప్రాంతాలున్నాయి. ఆంధ్రప్రదేశ్ కన్నా భౌగోళికంగా, జనాభా కన్నా పెద్ద రాష్ట్రాలు ఉన్నాయి. కానీ ఆ రాష్ట్రాలు వేటికి ఆ అవసరం రాలేదు, మరీ కొత్తగా ఆంధ్రప్రదేశ్ కు మాత్రమే ఎందుకు వస్తోంది? ఇంత పెద్ద దేశానికే రెండో రాజధాని లేదు. అలాంటిది ఒక చిన్న రాష్ట్రానికి మూడు రాజధానులు అవసరమా? దేశంలో అన్ని రాష్ట్రాలలో ఏ రాష్ట్రం హైకోర్టుని సపరేటుగా రాజధాని నగరం నుంచి కాకుండా వేరుగా పెట్టలేదు. కొన్ని రాష్ట్రాలు మాత్రం హైకోర్టు ను వేరే ప్రాంతంలో పెట్టి, అవసరాల కోసం, ప్రజల సౌకర్యం కోసం వివిధ ప్రాంతాల్లో అదనపు బెంచ్ లను ఏర్పాటు చేసుకున్నారే తప్ప హైకోర్టును, రాజధాని గురించి విడదీయలేదు. మూడు రాజధానులు ఏర్పాటు చేయలేదు, కానీ హైకోర్టు బెంచ్ లను మాత్రం ఏర్పాటు చేసుకున్నాయి. అంటే ప్రతి రాష్ట్రానికి హైకోర్టు ఉంది. అలాగే పాలన సౌలభ్యం కోసం, ప్రజల అవసరాల దృష్ట్యా అదనంగా ఒకటి, రెండు బెంచ్ లను ఏర్పాటు చేసుకున్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో అయితే 4 రాష్ట్రాలకు ఒకటే హై కోర్టు ఉంది. మిగతా రాష్ట్రాల్లో కేవలం బెంచ్ లు మాత్రమే ఉన్నాయి.

ముఖ్యంగా కావాల్సింది అభివృద్ధి వికేంద్రీకరణ. ఇప్పటికే మన రాష్ట్రం ఆర్థికంగా చాలా కష్టాల్లో ఉంది. పైగా అధికార వికేంద్రీకరణలో భాగంగా రాష్ట్రంలో ఉన్న 13 జిల్లాలను 26 జిల్లాలకు పెంచారు. ఆ విధంగా ప్రభుత్వానికి భారం పెరిగింది. కొత్తగా ఏర్పరిచిన జిల్లాల కలెక్టర్ కార్యాలయాలను ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం దగ్గర నిధులు లేక, గెస్ట్ హౌస్ లోనూ, హొటల్లోనూ, కళ్యాణ మండపాల్లోనూ కార్యాలయాలని ఏర్పాటు చేసుకోవాల్సిన పరిస్థితి. మరి ఇలాంటి పరిస్థితుల్లో మూడు రాజధానుల అంత అవసరం లేదు. వాటి వల్ల వాటికి అంత ఆవశ్యకతలేదు.

ప్రతి గ్రామపంచాయతీ ఒక సచివాలయాన్ని ఏర్పాటు చేశారు. ఇంతకన్నా వికేంద్రీకరణ ఏముంటుంది? ఏర్పాటు చేసిన కొత్త జిల్లాల కార్యాలయాలు, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం దగ్గర నిధులు లేవు. ఈ తరుణంలో మూడు రాజధానులు ఏర్పాటు ఏమాత్రం ఏర్పాటు అవుతుంది? ప్రభుత్వమంటే చట్టాలు చేసే శాసనసభ, వాటిని అమలు చేసే ప్రభుత్వ అధికారులు, న్యాయపరమైన చిక్కులు లేకుండా ఉండడానికి హైకోర్టు ఈ మూడు ఎక్కడ ఉంటే అదే రాజధాని. ఇదే మాట ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్ రెడ్డి గారు కూడా చెప్పారు. విశాఖను పరిపాలన రాజధాని చేస్తాము, అక్కడి నుండినే పాలిస్తామని జగన్ రెడ్డి సెలవిచ్చారు. విశాఖ ఆర్థికంగా ఎదుగుతున్న పట్టణం, వాణిజ్యపరంగా, దేశ రక్షణ, భద్రత పరంగా విశాఖ నగరం చాలా ప్రాముఖ్యత కలిగినది. రాష్ట్రంలోనే ఎక్కువ జనాభా ఉన్న నగరం. అలాంటి నగరంలో ఉన్నపళంగా పరిపాలన రాజధాని చేస్తాము అంటే భద్రత పరంగా చాలా ఒత్తిడి ఉంటుంది. కొత్తగా మౌలిక సదుపాయాలు కోసం భూసేకరణ చేయాలి. భవనాలు నిర్మించాలి. రాష్ట్ర ఖజానాకు అదనపు మోయలేనంత భారం. ఇప్పటికే అమరావతిలో భవనాలు ఉన్నాయి. విశాఖలో మళ్ళీ అంటే మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్టు.

ఇప్పటికే జరగాల్సిన వికేంద్రీకరణ జరిగిపోయింది. కొత్తగా మూడు రాజధానుల వలన కలిగే పరిపాలన సౌలభ్యం కంటే వచ్చే నష్టాలే ఎక్కువ. విశాఖ లాంటి నగరాలను ఆర్థిక రాజధాని లాగా, వాణిజ్య రాజధానిగా ఉంచి, అభివృద్ధి చేస్తే చాలు. దేశంలోనే ఒక గొప్ప నగరం అవుతుంది. ఇక్కడ నుండి అక్కడకు తరలి వెళ్ళి ఒత్తిడి పెరగడం తప్ప ఉపయోగం లేదు. అధికారం పూర్తిగా కేంద్రీకృతమైనా సమస్యే. అధిక మోతాదులో వికేంద్రీకరణ చేసినా సమస్యే. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పెంచిన జిల్లాల మౌలిక సదుపాయాలు కల్పిస్తే చాలు. రైతులు ముప్పై మూడు వేల ఎకరాల భూమిని ఇచ్చారు. అక్కడ ఏ మాత్రం కుంభకోణం జరిగి ఉన్నా బయటకు వెలికి తీయడం పెద్ద కష్టమేమీ కాదు. రాజధానిగా అమరావతిను ప్రకటించే 6 నెలల ముందు నుండి అక్కడ జరిగిన భూ క్రయవిక్రయాలు పరిశీలిస్తే చాలు. ఎవరు కొన్నారు అన్నది తెలిసిపోతుంది. మరి ఇంత తెలిసిన జగన్ రెడ్డికి ఇది కూడా తెలియదా? నెలకు 4 లక్షలు ఇచ్చి మరీ వందలమంది సలహాదారులు నియమించుకున్నారు మరి వారికి కూడా తెలియదా?

అమరావతి రాజధాని అని ప్రకటించిన తర్వాత కేంద్ర ప్రభుత్వం కూడా అమరావతి నిర్మాణానికి ఆర్థికంగా అండగా నిలుస్తోంది, నిధులు ఇస్తోంది. మరి ఇప్పుడు మూడు రాజధానులు అంటే నిధులు ఇస్తుందా? సీఎం మారిన ప్రతిసారీ రాజధాని మారుస్తుంటే పాలన ఏమవ్వాలి? 5 ఏళ్లలో చంద్ర బాబు ఏమి చేయలేదనే కదా జగన్ రెడ్డిను సీఎంగా చేశారు. మూడున్నర యేళ్లు అవుతున్నా ఇంకా రాజధాని నగరం మీద ఒక స్పష్టత లేదు. స్పష్టంగా ఒక ప్రాంతాన్ని రాజధానినీ చేసిన తర్వాత కూడా మూడు రాజధానులు అంటూ నాటకాలు ఆడుతున్నారు. ప్రాంతీయ విబేధాలు సృష్టించి ప్రజల మనోభావాలను రెచ్చగొడుతూ రాష్ట్రంలో అనిశ్చితిని తీసుకొచ్చారు.

మన దగ్గర ఆర్థిక వనరులు లేవు. ఏడాదిలో 365 రోజులకు గాను కనీసం 1 నెల కూడా %=దీ×% లో కనీస నిల్వలు కూడా మెయింటైన్ చేయలేని ఆర్థిక సంక్షోభంలో ఉన్న మన రాష్ట్రానికి మూడు రాజధానులు అవసరమా? జగన్ రెడ్డి కుటుంబం దాదాపు యాభై ఏళ్ళుగా పులివెందులకు ప్రాతినిధ్యం వహించారు. ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రి, ముఖ్యమంత్రులుగా చేశారు. కానీ కనీసం బస్టాండ్ కూడా కట్టించలేదు. 16 మెడికల్ కాలేజీలు, కడప లో స్టీల్ ప్లాంట్ కు శంకుస్థాపన రాళ్ళు వేశారు, మరి పనులు ఏమాత్రం చేశారు. కనీసం ఒక ఇటు కూడా వెయ్యలేదు. ఇలాంటి తరుణంలో మనకు కావల్సినది మూడు రాజధానులా ???

ప్రభుత్వం నిర్ణయాలు నిర్ణయాలు తీసుకోవడం హైకోర్టులో వాటి మీద పిటిషన్లు వేయడం, తదుపరి హైకోర్టు ప్రభుత్వానికి చివాట్లు పెట్టడం ఇదంత సర్వ సాధారణం అయిపోయింది. కోర్టు అసెంబ్లీకి ఎంత దగ్గర ఉంటే అంత మంచిది. సాక్షాత్తు అసెంబ్లీలో ఇచ్చిన మాటకే విలువ లేనప్పుడు, నిలకడ లేని సీఎం, మొండి వైఖరి ఇలాంటివి అన్నీ అభద్రత భావాన్ని తీసుకొచ్చారు. జుట్టున్న ఆవిడ ఎన్ని రకాల కొప్పులైనా వేస్తుంది, మరీ అరువుకు విగ్గు తెచ్చుకున్న ఆవిడ వేయాలంటే అవుతుందా? అవసరానికి మించిన అధికార వికేంద్రీకరణ రాష్ట్రానికి మంచిది కాదు. ఇప్పటికైనా ప్రభుత్వం అభివృద్ధి వికేంద్రీకరణ మీద దృష్టి సారించాలని ఆశిస్తున్నారు.

# ఎవరి ఒత్తిడితో పోలీసులు పవన్ పర్యటన అడ్డుకున్నారో చెప్పాలి

- ఓర్వలేనితనంతో వైసీపీ సర్కారు ర్యాలీ ఆపించింది
- విశాఖ గర్జన వైఫల్యంతో అక్కసు వెళ్లగక్కారు
- పోలీసులు విచిత్రంగా ప్రవర్తించారు.
- పవన్ కళ్యాణ్ ప్రజలకు కనబడడానికి వీల్లేదన్నారు
- ప్రజాస్వామ్యంలో అందరికీ సమాన హక్కులు ఉంటాయి
- పోలీసులు తీరుని ముక్తకంఠంతో ఖండిస్తున్నాం
- మీడియాతో జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్

**విశాఖపట్నం, (జనస్వరం) :** వైసీపీ తలపెట్టిన విశాఖ గర్జన విఫలమయ్యిందన్న అక్కసుతోనే పవన్ కళ్యాణ్ ర్యాలీని ప్రభుత్వం పోలీసుల సాయంతో బలవంతంగా ఆపేశారని జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో అందరికీ సమాన హక్కు ఉందని.., పోలీసుల తీరుని జనసేన పార్టీ ముక్త కంఠంతో ఖండిస్తోందన్నారు. ఎవరి ఒత్తిడితో పోలీసులు పవన్ కళ్యాణ్ పర్యటనను అడ్డుకున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. పవన్ కళ్యాణ్‌కి హారతులు ఇవ్వడానికి ప్రజలు రోడ్డు మీద నిల్చుంటే ఆయన్ని కనబడనీయకుండా బలవంతంగా కారులో కూర్చోవాలని హుకుం జారీ చేయడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం విశాఖలో పవన్ కళ్యాణ్ ర్యాలీని పోలీసులు అడ్డుకోవడంతో తెలుగు తల్లి ఫ్లై ఓవర్ దగ్గర నిలిచిపోయింది. అనంతరం నోవాటెల్ హోటల్‌లో పార్టీ నాయకులతో కలసి మీడియాతో మాట్లాడారు. సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ..

**పవన్ కళ్యాణ్ పర్యటనకు వారం క్రితమే భద్రత అడిగాం**

రాష్ట్ర రాజకీయాల్లో శనివారం ఊహించని సంఘటన జరిగింది. విశాఖ ప్రజలు పవన్ కళ్యాణ్ వస్తున్నారని రోడ్డు మీదకు వచ్చి స్వాగతం పలుకుతుంటే ఒక పోలీసు అధికారి కారెక్కి మీరు ప్రజలకు కనబడకూడదు. వాహనంలో కూర్చోవాలి అని బలవంతంగా ఆయన్ని ప్రజలతో కలవనీయకుండా చేయడం ఎంతో దుర్మార్గమైన చర్య, ప్రజాస్వామ్యంలో నిజంగానే ఇలా జరుగుతుందా? ఇది వాస్తవమా? అనిపించింది. సదరు పోలీసు అధికారి మీద ప్రభుత్వ పెద్దలు ప్రతి నిమిషం ఫోన్లు చేసే ఒత్తిళ్లు తెచ్చారు. పవన్ కళ్యాణ్‌ని ఎందుకు బయటకు తీసుకువచ్చారనే అంశం మీద బలవంతం చేసి పవన్ కళ్యాణ్‌తో వాగ్వాదానికి దిగేలా చేశారు. ప్రజలన్ని మేము కంట్రోల్ చేయాలని చెబుతున్నారు. లా అండ్ ఆర్డర్ ఎవరి సమస్య. మీరు ఎందుకు భద్రత ఇవ్వలేకపోయారు. వారం రోజుల క్రితమే పోలీసుల అధికారులకు ఉత్తరం రాసి పవన్ కళ్యాణ్ పర్యటనకు భద్రత అడిగాం. డీజీపీకి స్వయంగా నేను లెటర్ పెట్టాను. విమానాశ్రయంలో ఒక రోప్ పార్టీ ఇచ్చి ఎన్ఏడీ జంక్షన్ దాటే వరకు ఒక్క పోలీసు అధికారి లేరు. ఎవరు మాతో పాటు వచ్చి ప్రజల్ని నియంత్రించడం గాని, ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రయత్నం గాని చేయలేదు. ఎయిర్ పోర్టులో ప్రయాణీకులు ఇబ్బంది పడతారని ఒక అధికారి చెబితే ఒకే ఒక్క నిమిషంలో నేరుగా పవన్ కళ్యాణ్ వెళ్లి కారు ఎక్కేశారు. తనతో ప్రయాణించిన ఎవరికీ ఇబ్బంది కలగకూడదన్న మంచి మనసులో కారు ఎక్కేశారు.

**పోలీసు నియంత్రణ లేకే ఇబ్బందులు తలెత్తాయి**

మహిళలు పవన్ కళ్యాణ్‌కి హారతులు పట్టేందుకు రోడ్డు మీదకు వచ్చి నిలబడితే కనీసం వారికి కనబడనీయకుండా బలవంతంగా కారులో కూర్చోబెట్టారు. పోలీసులను రిక్వెస్ట్ చేసినా వాళ్లు విచిత్రంగా ప్రవర్తించారు. ఒక నాయకుడు ఒక ప్రాంతానికి వచ్చినప్పుడు ప్రజలు ఆయన్ని స్వాగతించడానికి రోడ్డు మీద నిలబడితే మీరు ఎందుకు అడ్డుకుంటున్నారు. కార్యక్రమానికి భద్రత ఇవ్వాల్సిన బాధ్యత గాని, ట్రాఫిక్ నియంత్రణ గాని చేపట్టకపోవడం వల్లే ఇన్ని సమస్యలు తలెత్తాయి. ఎంతో ఇబ్బంది ఉన్నా ఉదయం నుంచి నిలబడిన పోలీసును తప్పకుండా కృతజ్ఞతలు చెప్పాలి. కానీ ఇలాంటి చర్యలు సరికాదన్నారు. మీడియా సమావేశంలో పార్టీ అధికార ప్రతినిధులు సుందరపు విజయ్ కుమార్, పర్చూరి భాస్కరరావు, సందీప్ పంచకర్ల తదితరులు పాల్గొన్నారు.

## జనసేనపై వైసీపీ దౌర్జన్యాలు మానుకోవాలి



**పుట్టపర్తి, (జనస్వరం) :** అనంత పురం జిల్లాలో అధిక వర్షాల కారణంగా పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువు మండల జనసేనపార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు పూల శివప్రసాద్ మాట్లాడుతూ అనంతపురం పట్టణంలో వరదలు ముంచితే చాలా ప్రాంతాలు నీటిమయం అవడం జరిగింది. ఈ కారణంగా గత మూడు రోజులుగా ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఆహార పదార్థాలు, నిత్యవసర సరుకులు, పండ్లు జనసేనపార్టీ తరపున మా జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్, రాష్ట్ర కార్యనిర్వాహక ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్, ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, జిల్లా నాయకులు అందరూ ప్రజలకు అందజేస్తున్నారు. స్థానిక వైసీపీ నాయకులు ప్రజలకి ఈ ఇబ్బంది పరిస్థితులలో ఎటువంటి సాయం చేయకపోగా, ప్రజలకు అండగా నిలబడుతున్న మా జనసేన పార్టీ నాయకులకు ప్రజలలో మంచి పేరు రాకూడదని అదే పనిగా ప్రజలకు సాయం అందకుండా అడ్డుపడడం అమానుషం. ప్రజలు కష్టకాలంలో ఉన్నప్పుడు ప్రజల ఓట్లతో గెలిచిన మీరు అండగా ఉండవలసింది పోయి వారికి అందే సాయాన్ని కూడా అందకుండా చేయడం దుర్మార్గం. మీకు ప్రజలు తప్పకుండా తగిన బుద్ధి చెబుతారని మేము జనసేన పార్టీ పుట్టపర్తి నియోజకవర్గం తరపున హెచ్చరిస్తున్నాము అని తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పూల వెంకటేష్, పసుపులేటి సూర్యనారాయణ, %em%.నరేంద్ర భూపతి, పూల రెడ్డప్ప గూడా మధు, ముత్తా నరేంద్ర, సమ్మిటి నవీన్, సాకే తేజ ప్రదీప్, పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులను పరామర్శ

**అనంతపురం, (జనస్వరం) :** అనంతపురం జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అనంతపురం రూరల్ మండలం హమాలిని కాలనీ, ఆదర్శనగర్, జాకీర్ కొటాల్, దండోరా కాలనీలలో వరద పరిస్థితిని సమీక్షిస్తూ వరద బాధితులను జనసేనపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్షులు టి.సి వరుణ్, రాప్తాడు నియోజకవర్గ ఇంచార్జ్ సాకే పవన్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి భవాని రవి కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా మీడియా ముఖంగా చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి రాజకీయాలను పక్కన పెట్టి వరద బాధితులకు తక్షణ సాయంగా రూ 10,000లు ఆర్థికసాయం, ఆహార పదార్థాలు అందించి పునరావాస కేంద్రాలు ఎక్కువగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వల్లే ఈ కాలనీలు జలమయం కావడానికి ప్రధాన కారణం అని మండిపడ్డారు.



ఎలక్షన్ ముందు ప్రజలకి అది చేస్తాం ఇది చేస్తాం అని నమ్మబలికి గెలిచాక ఇంతలా ఇబ్బంది ప్రజలు పడుతున్న వట్టించుకున్న పాపానపోలేదు. అలాగే ప్రజల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, ఆపదలో ఉన్నవారికి సాయం చేయడానికి వచ్చే జనసేన కార్యకర్త లపై అధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకులు సహాయం చేయనీకుండా అడ్డుపడుతున్నారని తెలిపారు. జిల్లా నాయకులు ఈశ్వర్, నాగేంద్ర, విజయ్, కృష్ణ, నిర్వాహక సభ్యులు మధు, వెంకటేష్ మండల అధ్యక్షులు రామాంజనేయులు, సంయుక్త కార్యదర్శి కోడిమి నారాయణస్వామి, జనసేన పార్టీమండల నాయకులు వెంకటేష్, నవీన్, రమేష్, బాబు, సదా, ముస్తఫ, రాయల్ నరేష్ పాల్గొన్నారు.

## ఆర్ఆర్ పేట వాసులకు న్యాయం చేయాలి

**విజయవాడ, (జనస్వరం) :** పాత రాజరాజేశ్వరి పేటలో పర్యటన సందర్భంలో జనసేనపార్టీ విజయవాడ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గ ఇంఛార్జ్ పోతిన వెంకట మహేష్ కలెక్టర్ ని కలిసి ఆర్ఆర్ పేట వాసులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా వారు ఇక్కడే నివాసం ఉంటున్నారని, రైల్వే అధికారులకు ప్రత్యామ్నాయ స్థలము కేటాయించి వీరికి ఇక్కడ శాశ్వత ప్రాతిపదికన ఇళ్లపటాలు కేటాయించి రిజిస్ట్రేషన్ చేయించి ఇవ్వాలని కోరారు. రైల్వే అధికారులు పదే పదే ఈ ప్రాంత వాసులకు నోటీసులు జారీ చేస్తూ తీవ్రమైన ఒత్తిడి చేస్తున్నారని, ఆర్ఆర్ పేట వాసులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు కలెక్టర్ ఢిల్లీరావు, రైల్వే డిఆర్ఎంతో మాట్లాడి సానుకూల నిర్ణయం వచ్చేలాగా ప్రయత్నం చేస్తామన్నారు. మేయర్



స్థానంలో ఉన్న భాగ్యలక్ష్మి ఆర్ఆర్ పేట వాసులతో అవాస్తవాలు మాట్లాడుతున్నారని, రైల్వే అధికారులకు ప్రత్యామ్నాయ స్థలం చూపించడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని, సీఎం జగన్ లిఖితపూర్వకంగా ఆర్ఆర్ పేట వాసులకు ఇచ్చిన హామీని నగరంలో ఉన్న అధికారులు అధికార పార్టీ నాయకులు అమలు చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని, ఆర్ఆర్ పేట వాసులకు అన్యాయం చేయాలని చూస్తే జనసేన పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఆర్ఆర్ పేట వాసులకు అన్ని రకాలుగా అండగా నిలబడతామన్నారు. షేక్. షాహీన, కొరగంజి రమణ, పొట్నూరి శ్రీనివాసరావు, బత్తుల వెంకటేష్, బావిశెట్టి శ్రీనివాస్, జగదీష్, పవన్ కళ్యాణ్, వెంకటేష్, సూకరాజు, మహేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆళ్ళగడ్డలో అభివృద్ధి ఎక్కడ? జనసేన నాయకులు మైలేరి మల్లయ్య

**ఆళ్ళగడ్డ, (జనస్వరం) :** ఆళ్ళగడ్డ జనసేనపార్టీ కార్యాలయంలో జనసేనపార్టీ నాయకులు మైలేరి మల్లయ్య మీడియాతో మాట్లాడుతూ 17వ తారీఖున రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆళ్ళగడ్డ వస్తున్నారు. 2019 ఎలక్షన్ల ముందు జగన్ మోహన్ రెడ్డి వైసీపీ అధికారంలోకి వస్తే రైతు భరోసా కింద రైతులకు 12,500 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చి కేంద్ర ప్రభుత్వం మోడీ ఇస్తున్నటువంటి 6 వేల రూపాయలతో కలిపి రైతు భరోసా కింద 13,500 రూపాయలు ఇవ్వడం మడమ తిప్పడం కాదా అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం ఇచ్చినటువంటి రైతు భరోసా 7,500 వేల రూపాయలకి రైతులకు 4 ఎరువుల బస్తాలు కూడా రావని అలాంటి పరిస్థితుల్లో మీరు ఆళ్ళగడ్డకు వచ్చి రైతు భరోసా కింద బటన్ నొక్కడానికి ఇంతదూరం రావాల్సిన అవసరం లేదని రైతులు ప్రభుత్వం నుంచి కోరుకుంటున్నది రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర పంటని ఆరా పెట్టుకోవడానికి కల్లాలు, పండించిన పంటను నిల్వ ఉంచడానికి వేర్ హౌస్లు కోరుకుంటున్నారు తప్పా మీరు ఇస్తున్నటువంటి 7500 వేల రైతు భరోసా కోసం కాదని రైతులు పండించిన పంటను వ్యాపారులు



సిండికేట్గా ఏర్పడి రైతుకు గిట్టుబాటు ధర కల్పించకుండా తక్కువ ధరకే కొనుగోలు చేసి రైతుల ఆత్మహత్యలకు ప్రభుత్వం, ఇటు దళారీ వ్యవస్థ ప్రత్యక్ష కారకులు కాదా అని ప్రశ్నించారు. ఆళ్ళగడ్డ నియోజకవర్గంలో కొన్ని కుటుంబాల మధ్య రాజకీయ ఆధిపత్యం చెలాయిస్తూ పదవులు అనుభవించి ఆళ్ళగడ్డ ఏమి అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. ఆళ్ళగడ్డ గత యాభై ఏళ్ల సంవత్సరాల నుండి రాజకీయ నాయకులు ఉన్నత పదవులు అనుభవించిన నేటికి డ్రైనేజి వ్యవస్థను చేయలేకపోయారు, 100 పడకల హాస్పిటల్ కూడా ఇప్పటికీ పూర్తికాలేదు కేవలం ప్రైవేట్ హాస్పిటల్ దళారులను పెంచి పోషించడం కాదా మీరు హాస్పిటల్ అభివృద్ధి చేయకపోవడానికి కారణం? ఆళ్ళగడ్డలో గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ నిర్మించలేక లేకపోయారు, ప్రైవేట్ కాలేజీలు యాజమాన్యాలను పెంచి పోషించడం కాదా డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయడానికి కారణం, చదువుకున్న యువతకు పరిశ్రమలు తీసుకువచ్చి ఉపాధి కల్పించలేకపోయారు. రైతులు పండించిన పంటను నిల్వ ఉంచుకోవడానికి ప్రభుత్వ వేర్ హౌస్ లో నిర్మించక పోవడానికి కారణం, ప్రైవేటు వేర్హౌస్ దళారులను పెంచి పోషించడం కాదా? ఆళ్ళగడ్డ నియోజకవర్గంలో రోడ్లు గుంతలమయంతో ప్రమాదం రూపంలో ఎంతో మంది గాయాలతో, చనిపోతున్నారని అలాగే సిరివెళ్ల, ఖాదరాబాద్ రహదారి మధ్యలో బ్రిడ్జి నిర్మించాలని, రుద్రవరం, చిన్నకంబలూరు రహదారి మధ్యలో బ్రిడ్జి నిర్మించాలని, చాగలమర్రి, ముత్యాలపాడు రహదారి మధ్యలో బ్రిడ్జి నిర్మించాలని, ఇవే కాకుండా చాలా ప్రాంతాల్లో బ్రిడ్జిలు లేక చిన్నపాటి వర్షానికే ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతూ వాగులు దాటుతూ చనిపోతున్నారని తెలియజేశారు. 40 సంవత్సరాల క్రితం ఎన్టీఆర్ హయాంలో ఏర్పడినటువంటి తెలుగు గంగ కాలువలు నేటికీ పూర్తి కాకపోవడం ఆళ్లగడ్డ రాజకీయ నాయకుల చేతగానితనం కాదా? ఆళ్ళగడ్డలో ప్రముఖ పుణ్యక్షేత్రాలైన అహోబిలం, రామతీర్థం అభివృద్ధికి ఎందుకు నోచుకోలేదు దళారీ వ్యవస్థను ఎవరు పోషిస్తున్నారు? ఆళ్ళగడ్డ టౌన్ లో 30 వేల జనాభా ఉండి కూడా కనీసం సాయంకాలం సేదతీరడానికి ఒక పార్క్ కూడా నిర్మించ లేకపోవడానికి పాలకుల చేతగానితనం కాదా? ఆళ్ళగడ్డ నియోజకవర్గంలో ఎంత మంది నాయకులు వచ్చిన, పదవులు అనుభవించిన వారి కుటుంబాలు ఆర్థికంగా ఏది గారే తప్పా ఆళ్ళగడ్డ నియోజకవర్గం అభివృద్ధి చేయాలనే ఆలోచన ఎవరికి లేకపోవడం సిగ్గు చేటు కాదా, ఆళ్ళగడ్డ నియోజకవర్గంలో రాజకీయాలను శాసిస్తున్నది కొన్ని వర్గాలు కాదా ఆళ్ళగడ్డ నియోజకవర్గం అభివృద్ధి చేస్తుంటే ప్రజలు ఏమైనా మిమ్మల్ని ఆపరా అభివృద్ధి చేయరు ఎందుకంటే ప్రజలు ఎప్పటికీ కష్టాల్లో ఉండాలి, సమస్యలతో నాయకుల కోసం ఎదురు చూడాలి ప్రజల పేదరికాన్ని ఆసరా చేసుకుని రాజకీయంగా లబ్ధిపొంది ప్రజల సమస్యలను గాలికి వదిలేయడం కాదా? రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆళ్ళగడ్డ నియోజకవర్గ అభివృద్ధికి మీరేం మీరేం చేయబోతున్నారో ప్రజలకు తెలియజేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రజలు కోరుకుంటున్నది సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధిని కోరుకుంటున్నారని తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఆళ్ళగడ్డ నియోజకవర్గ సమస్యలు ముఖ్యమంత్రికి తెలియజేసి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాలని ఆళ్లగడ్డ జనసేనపార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాచంశెట్టి వెంకట సుబ్బయ్య, కుమ్మరి నాగేంద్ర, బావికడి గుర్రప్ప, చైతన్య పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వం కడుతుంది మూడు రాజధానులు కాదు.. మూడు రాజ ప్రాసాదాలు

- విశాఖ జగన్ రెడ్డి కోటరీకి మాత్రమే ఆర్థిక రాజధాని
- రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి చేశారని వైసీపీ నాయకులు గర్జిస్తారు?
- దమ్ముంటే ప్రత్యేక హోదా, రైల్వే జోన్ల కోసం కేంద్రం ముందు గర్జించాలి
- మంత్రులకు పదవులు ఇచ్చింది.. పవన్ కళ్యాణ్ ని విమర్శించడానికా?
- 'పులి రాజా' అమర్ నాథ్ మంత్రయ్యాక రాష్ట్రానికి ఎన్ని పరిశ్రమలు వచ్చాయి?
- తిరుమల కొండపై మంత్రి రోజా రాజకీయాలు మాట్లాడతారా?
- ప్రోటోకాల్ దర్శనాల పేరుతో రోజా ఎంత వసూలు చేస్తున్నారు?
- చిల్లర కోసం సంతకాలు చేయడం.. పవన్ కళ్యాణ్ ని తిట్టడమే ఆమె డ్యూటీ
- పవన్ కళ్యాణ్ ట్వీట్లకు సమధానాలు చెప్పాలి
- మీడియా సమావేశంలో జనసేనపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్




**విజయవాడ, (జనస్వరం) :** వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో కడుతోంది మూడు రాజధానుల కాదని, మూడు రాజధానుల ముసుగులో మూడు రాజప్రాసాదాల నిర్మాణం చేపడుతోందని జనసేనపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ వ్యాఖ్యానించారు. వైసీపీ నాయకులు, ముఖ్యమంత్రి సన్నిహితుల ఆర్థిక ప్రయోజనాల కోసమే విశాఖను ఆర్థిక రాజధానిగా ప్రకటించారన్నారు. అమరావతి రైతుల పోరాటానికి యావత్ ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం మద్దతు లభించిందని, అది చూసే విశాఖలో గర్జనలు అంటూ వైసీపీ నాయకులు ఊగుతున్నారని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వ అరాచక పాలన, జగన్ రెడ్డి చెత్త పాలన గురించి పవన్ కళ్యాణ్ ట్వీట్ చేస్తే.. సమాధానం చెప్పాల్సింది పోయి మంత్రులు ఇష్టారీతిన మాట్లాడడాన్ని తప్పుబట్టారు. మంగళవారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని జనసేన పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోతిన మహేష్ మాట్లాడుతూ "జగన్ రెడ్డి ప్రభుత్వం అంటే అభివృద్ధికి కాదు.. కూల్చివేతలకు బ్రాండ్ అంబాసిడర్ అన్న విషయం రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ తెలుసు. రాష్ట్రంలో ఈ ప్రభుత్వం కడుతోంది మూడు రాజధానులు కాదు. మూడు రాజ ప్రాసాదాలు. ఇప్పటికే తాడేపల్లిలో ఒక ప్యాలెస్ కట్టారు. ముఖ్యమంత్రి భార్య భారతి కోసం విశాఖ రుషి కొండలో మరో ప్యాలెస్.. మూడో ప్యాలెస్ రాయలసీమలో కట్టే ప్రయత్నం చేస్తున్నారు. మూడు రాజధానుల ముసుగులో మూడు రాజ ప్రసాదాల నిర్మాణం జరుగుతోంది. దీనిపై వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు స్పందించాలి. విశాఖలో రాజధాని పెట్టే ముందు జగన్ రెడ్డి ఉత్తరాంధ్రకు తెచ్చిన ప్రాజెక్టులేంటో ప్రజలకు చెప్పాలి. ఉత్తరాంధ్ర నాయకులు చూస్తే.. ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతారు. వారు ప్రత్యేక హోదా గురించి మాట్లాడుతున్నారా? విశాఖ రైల్వే జోన్ గురించి మాట్లాడుతున్నారా? ఉత్తరాంధ్ర సుజల స్రవంతి గురించి, స్టీల్ ప్లాంట్ గురించి ఎక్కడా మాట్లాడరు. ఉత్తరాంధ్ర వలసల గురించి మాట్లాడరు. ఏం మాట్లాడని మీరు ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని ఎలా అభివృద్ధి చేస్తారో.. ప్రజలకు సమాధానం చెప్పాలి. మాట్లాడితే విశాఖపట్నం ఆర్థిక రాజధాని అని చెబుతున్నారు. విశాఖ కేవలం వైసీపీ నాయకులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, జగన్ రెడ్డి సొంత కోటరికి మాత్రమే ఆర్థిక రాజధాని. అధికారంలోకి రాగానే సింహాచలం భూములు కొట్టేసే ప్రయత్నం చేశారు. ఇవాళ దసపల్లా భూములు, రుషికొండ, విశాఖ చుట్టూ ఉండే ప్రభుత్వ భూములను ఇష్టానుసారం కబ్జా చేస్తున్నారు. ఇవన్నీ వైసీపీ నాయకులు, ముఖ్యమంత్రి సన్నిహిత వర్గం కోసం. ఈ నాయకులు ఇష్టానుసారం దోచుకోవడం కోసం.

**దమ్ముంటే కేంద్రం ముందు గర్జించండి**

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఎక్కడైనా ఒక్క ఇటుక పేర్చారా? ఒక బస్తా సిమెంటు కలిపి నిర్మాణం చేపట్టారా? వైసీపీ నాయకులు దీనికి సమాధానం చెప్పాలి. వైసీపీ నాయకులు మియ్యావ్.. మియ్యావ్ అనడం కాదు.. దమ్ముంటే కేంద్రంలో బీజేపీ ముందుకు వెళ్లి గర్జించాలి. ప్రత్యేక హోదా కావాలి. రైల్వే జోన్ కావాలి. వెనుకబడిన జిల్లాలకు ఆర్థిక ప్రోత్సాహం కావాలి. రాజధాని నిర్మాణానికి డబ్బులు కావాలని ప్లకార్డులు పట్టుకోండి చాలు. ఆ దమ్ము ధైర్యం లేని మీకు ఈ గర్జనలు ఎందుకు? మీకు నిజంగా పౌరుషం, దమ్ము, ధైర్యం ఉంటే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరించవద్దని అడగండి. ఇవేమీ మాట్లాడని మీరు ఏం గర్జిస్తారు?

**పులిరాజా అమర్ నాథ్ మంత్రిగా చేసిందేంటో చెప్పాలి**

మంత్రులు ఇష్టానుసారం మాట్లాడుతారు. వీరికి మంత్రి పదవులు ఇచ్చింది దేనికో అర్థం కాదు. పవన్ కళ్యాణ్ ని విమర్శించడానికి, ఇష్టానుసారం నోటికి వచ్చింది మాట్లాడడానికి మినహా వీరికి వేరే పని లేదు. వీరు చేయాల్సిన పనులన్నీ సకలశాఖల మంత్రి సజ్జల రామకృష్ణా రెడ్డి చూసుకుంటారు. వీరేమో పవన్ కళ్యాణ్ మీద విమర్శలకు పరిమితం అవుతారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ లేదు. ఇసుక ఇష్టానుసారంగా దోచేస్తున్నారు. మద్యం ఏరులై పారుతోంది. ప్రభుత్వ బడులు మూసేశారు. ఉత్తరాంధ్ర నుంచి వలసలు కొనసాగుతున్నాయి. వ్యవస్థల్ని నిర్వీర్యం చేస్తున్నారు. ఈ విధమైన కక్షపూరిత రాజకీయాలు చేస్తున్న జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని, వైసీపీ నాయకుల్ని ప్రజలు తరిమికొట్టే రోజులు ఎంతో దూరం లేవని జనసేన పార్టీ తరఫున హెచ్చరిస్తున్నాం. మంత్రులు ఒకరు బ్యాగు వేసుకుని ట్విట్టర్ లో ఫోటోలు పెడతారు. ఏం పీకారని ట్విట్టర్లో ఫోటోలు. ఇంకోకరు సూటు బూటు వేసుకుని ఫోటోలు. ఇంకొకరు పర్యాటక శాఖకే కొత్త అర్థం చెప్పిన మంత్రి. వీళ్ళా పవన్ కళ్యాణ్ని విమర్శించేది. మీ జాతకాలు రాష్ట్ర ప్రజలకు తెలియవా? మీకు దమ్ముంటే కేంద్రం ముందు గర్జించండి. ప్రత్యేక హోదా తెస్తాం. రైల్వే జోన్ తెస్తాం. వెనుకబడిన జిల్లాలకు ఆర్థిక ప్యాకేజీ కేంద్రం ముక్కు పిండి సాధిస్తాం అని గర్జించండి. రాష్ట్రానికి ఎన్నివేల కోట్ల పెట్టుబడులు తెచ్చారు. ఎన్ని ఉద్యోగాలకు రూపకల్పన చేశారు. ఏ ఏ పరిశ్రమలు తెచ్చారో పులిరాజా గుడివాడ అమర్నాథ్ చెప్పగలరా? మీరు మంత్రి అయ్యాక రాష్ట్రానికి చేసిందేంటో చెప్పాలని సవాలు విసురుతున్నాం. మంత్రి పదవి వచ్చిన దగ్గర నుంచి విశాఖ బీచ్ లో ఫోటో షూట్లు మినహా చేసిందేమైనా ఉందా? సినిమాల్లో కామెడీ రోల్స్ కోసం ఫోటో షూట్ చేసుకుంటున్న అతనికి పవన్ కళ్యాణ్ గురించి విమర్శించే స్థాయి ఉందా? దమ్ముంటే విశాఖకు తెచ్చిన ఒక్క పరిశ్రమ, వేసిన రోడ్డు, స్టీల్ ప్లాంట్ కోసం చేసిన పోరాటం గురించి చెప్పు. రికార్డింగ్ డాన్సులు వేసుకునే నువ్వు పవన్ కళ్యాణ్ ని విమర్శిస్తుంటే జనం నవ్వుకుంటున్నారు.

**పదే పదే తిరుమల వెళ్ళేది భక్తితో కాదు**

తిరుమలలో రాజకీయాలు మాట్లాడరాదన్న నిబంధన తుంగలో తొక్కి తిరుమలలో జబర్దస్త్ షోలాగా వెకిలి నవ్వులు.. వెకిలి చేష్టలతో మంత్రి రోజా కామెంట్లు చేస్తారు. ప్రతి 15 రోజులకి ఒకసారి తిరుమల వెళ్లి 30 మందికి ప్రోటోకాల్ దర్శనం చేయించడం.. బయటకు వచ్చాక వారి నుంచి చిల్లర వసూలు చేయడం ఆమె పనిగా పెట్టుకున్నారు. లేకపోతే 15 రోజులకోసారి అంత మందితో ప్రోటోకాల్ దర్శనం ఎందుకు? ఒక్కొక్కరి నుంచి ఎంత వసూలు చేస్తున్నారు. ఆమెకు ఇచ్చిన శాఖ ఏంటో ఆమెకే తెలియదు. విశాఖలో క్రూయిస్ కి అనుమతి ఇవ్వగానే రోజా ఇంటికి బెంజ్ కారు తాళాలు వెళ్ళాయనే మాటకు ఎందుకు సమాధానం చెప్పడం లేదు. మీరు బెంజికారు తీసుకున్నారా? లేదా? సమాధానం చెప్పండి. పర్యాటక మంత్రిగా రోజా ఆధ్వర్యంలో రుషికొండ విధ్వంసం జరుగుతోంది. రుషికొండకు మీరు బోడిగుండు కొట్టించారా లేదా? మీకు పంపిన దస్త్రం మీద సంతకం పెట్టడం.. చిల్లర తీసుకోవడం.. పవన్ కళ్యాణ్ ని తిట్టడం ఇదేనా మీ డ్యూటీ. పర్యావరణాన్ని రక్షించాల్సింది పోయి ఇంత విధ్వంసం సృష్టిస్తూ ఇంకా మాట్లాడుతారా?

**రోజా బయోపిక్ తీస్తే..**

రాష్ట్ర పర్యాటక మంత్రి రోజా బయోపిక్ తీస్తే సెన్సార్ కూడా అవదని చాలా మంది మాట్లాడుకుంటున్నారు. మీ లీలలన్నీ బయటకు వస్తాయి. మీ మంత్రిత్వ శాఖకు మీరు న్యాయంగా పని చేయండి. పవన్ కళ్యాణ్ గురించి ఇష్టానుసారం మాట్లాడితే ఊరుకునేది లేదు. అమరావతి ఉద్యమం మరో స్వతంత్ర ఉద్యమం లాంటిది. అమరావతి రైతుల మీద ఎన్ని అవాస్తవాలు ప్రచారం చేసినా, కేసులు పెట్టినా చెక్కు చెదరని ఆత్మ విశ్వాసంతో వారు చేస్తున్న పోరాటానికి రాష్ట్ర ప్రజలు ఆమోదం తెలిపారు. పవన్ కళ్యాణ్ రైతుల త్యాగాన్ని గుర్తించి అమరావతికి మద్దతు ప్రకటించారు. ఊరూరా జనసేన శ్రేణులు వారికి అండగా నిలబడుతున్నారు. ఇబ్బంది పెట్టాలని చూస్తే ప్రతిఘటన తప్పదు" అన్నారు.

## వర్షాల వల్ల దెబ్బతిన్న మొక్కజొన్న పంట రైతులకు నష్టపరిహారం అందించాలి : జనసేన నాయకురాలు కాంతిశ్రీ

**లావేరు, (జనస్వరం) :** శ్రీకాకుళం జిల్లాలో గత 10 రోజులుగా కురుస్తున్న వర్షం కారణంగా మొక్కజొన్న, ఇతర పంటలు పూర్తిగా నాశనం అయిపోయాని మొక్కజొన్న ఎకరానికి పాతిక నుంచి 30 వేల రూపాయలు పెట్టుబడి పెట్టగా ఆ డబ్బులు కూడా వచ్చే పరిస్థితి లేదని ఎచ్చెర్ల జనసేన నాయకురాలు కాంతిశ్రీకి రైతులు వివరించడం జరిగింది. ఈ విషయంపై లావేరు గ్రామ పంచాయతీ నుంచి రైతులు, ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన నాయకురాలు కాంతిశ్రీ కలెక్టర్ ఆఫీసుకు వచ్చి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా



శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకుంటామని రైతులుకు చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా ఎచ్చెర్ల నియోజకవర్గం జనసేన పార్టీ నాయకురాలు కాంతిశ్రీ మాట్లాడుతూ రైతులకు మేలు జరిగేలా చూడాలని కలెక్టర్ కి చెప్పడం జరిగిందని, దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, రైతులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులతో కలిసి జాషనే ఈద్‌లో పాల్గొన్న జనసేనపార్టీ నాయకులు పోతిన మహేష్



**విజయవాడ, (జనస్వరం) :** మీలాదున్నబి సందర్భంగా వన్ టౌన్ పంజా సెంటర్ నుంచి కాళేశ్వరరావు మార్కెట్ జుమ్మ. మస్జిద్ వరకు దావతే ఇస్లామి ఆర్గనైజర్ సలీమ్ అధ్వర్యంలో నిర్వహించిన జనసేనపార్టీ విజయవాడ జులూస్ లో నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ పాల్గొని అందరికీ ఈద్ శుభాకాంక్షలు తెలుపుతూ ముస్లిం సోదరులతో కలిసి జులూస్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఎజాస్ షేక్, మహమ్మద్ ఇబ్రహీం, మీర్జా, మోబినా, సయ్యద్, కొరగంజి వెంకట రమణ, రెడ్డిపల్లి గంగాధర్, బత్తుల వెంకటేష్, పొట్నూరు శ్రీనివాస్, సాయి నాగోతి, దాసిన. జగదీష్, పవన్ కళ్యాణ్, మురళి కృష్ణ, నరేష్, పిల్ల.రవి, రామిశెట్టి. మురళి, మద్దెల కనకారావు బావిశెట్టి శ్రీనివాస్, చిరంజీవి, రాము, సోమి. మహేష్ పాల్గొన్నారు.

## జనసైనికుడి కుటుంబానికి అండగా ఆమదాలవలస జనసేన నాయకులు



**ఆమదాలవలస, (జనస్వరం) :** శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస నియోజకవర్గం, సింగన్నపాలెం గ్రామంలో జనసైనికుడు కరణం కిరణ్ క్యాన్సర్ వ్యాధితో చనిపోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న జనసేన నాయకులు కొత్తకోట నాగేంద్ర, కోరుకొండ మల్లేశ్వరావు, స్దానిక జనసేన ఎంపీటీసీ సిక్కోలు విక్రమ్ కొల్ల జయరామ్, తులగాపు మౌళి, కిల్లన నరేష్, టంకాల శ్రీనివాస్ కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఆ కుటుంబానికి 35000 వేల రూపాయలు జనసేనపార్టీ తరుపున అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీకు ఏ కష్టం వచ్చినా జనసేనపార్టీ, జనసైనికులు అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రులకు తిట్టడంలో ఉన్న శ్రద్ధ ప్రజాసమస్యలపై లేదు..! జనసేన నాయకులు బొమ్మన పురుషోత్తమ రెడ్డి



**అనంతపురం, (జనస్వ రం) :** అనంతపురం జిల్లా జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్య దర్శి బొమ్మన పురుషోత్తమ రెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్ర మంత్రి అయినా రోజా మీరు మాట్లాడేది ఎలా ఉందంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉం దని, పవన్ కళ్యాణ్ ఏ రోజు వచ్చిన ఎప్పుడు వచ్చినా ఆయన ప్రజా సమస్యల మీద మాత్రమే మాట్లాడతారని, ప్రజల సమస్యల పైన మాత్రమే పోరాడతారని తెలిపారు. మరి మీరు మంత్రిగా ఉండి పర్యాటకంగా రాష్ట్రాన్ని ఏమి అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో నిత్యం ప్రజా సమస్యల పైన పోరాడే నాయకుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాత్రమే అని పేర్కొన్నారు. అలాగే రాంబో రాంబాబు అధికారంలో ఉన్నది మీరే కదా ప్యాకేజీ ప్యాకేజీ అని మాట్లాడే బదులు మరి మీరు నిరూపించవచ్చు కదాని తెలిపారు. మీది తెలుగుదేశం పార్టీది 60:40 బంధం కదా అందుకే మీరు ప్రతిపక్షంలో ఉన్న ప్పుడు బాబుపై అవినీతిపైన పుస్తకాలు విడుదల చేసి నేటికీ వాటి మీద చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ ని విమర్శించడం మీద పెట్టిన శ్రద్ధ పోలవరం ప్రాజెక్టు మీద అలాగే ప్రాజెక్టుల భద్రత మీద పెడితే బాగుంటుందని హితవుపలికారు.

## గర్భన సత్తిబాబు ఆధ్వర్యంలో జనంలోకి - జనసేన



**పాలకొండ, (జనస్వరం) :** పాలకొండ మండలం లుంబూరు గ్రామంలో జనసేన పార్టీ పాలకొండ నియోజకవర్గ నాయకులు గర్భన సత్తిబాబు గడప గడపకు జనసేనపార్టీ సిద్ధాంతాలు, మేనిఫేస్టో వివరించడం జరిగింది. అలానే గ్రామంలో పలు సమస్యలను తెలుసుకొని అధికార, ప్రతిపక్ష పార్టీ వైఫల్యాలని ప్రజలకు తెలియజేస్తూ వచ్చే ఎన్నికల్లో జనసేనపార్టీకి ప్రతి ఒక్కరు సపోర్ట్ చేయాలని మీ అమూల్యమైన ఓటును గాజు గ్లాస్ గుర్తుపై వేసి జనసేనపార్టీని అధికారంలోకి తీసుకురావాలని జనసేన పార్టీతోనే వెనుకబడిన ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధిలోకి వస్తుందని రేపటి పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని పవన్ కళ్యాణ్ లాంటి నాయకుడిని మనం గెలిపించుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## ఒంగోలు జనసేనపార్టీ కార్యాలయంలో టీం పొలిటికల్ సేన రెండోవ వార్షికోత్సవ పోస్టర్ ఆవిష్కరణ




**ఒంగోలు, (జనస్వరం) :** ఒంగోలులోని జనసేనపార్టీ కార్యాలయంలో ప్రకాశం జిల్లా జనసేనపార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ టీం పొలిటికల్ సేన రెండోవ వార్షికోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అరుణ రాయపాటి, ప్రకాశం జిల్లా జనసేనపార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల, ఒంగోలు నగర జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి ఆకుపాటి ఉష, వీర మహిళ సుంకర కళ్యాణి, జనసేన నాయకులు పర్చూరి అవినాష్, అశోక్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు సిటీ నియోజకవర్గంలో 150 రోజుకి చేరుకున్న పవనన్న ప్రజాబాట

**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేనపార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 149వ రోజున 49వ డివిజన్ గుండాల సుబ్బారెడ్డి తోట ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ తిరిగి ప్రజా సమస్యల అధ్యయనం చేసి పరిష్కారం దిశగా పోరాడుతామని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు సిటీ నియోజకవర్గ ప్రజలందరి అపూర్వ ఆదరణతో పవనన్న ప్రజాబాట 150వ రోజుకి చేరుకుంటోందని, ఇప్పటివరకు నిర్విరామంగా, నిరాటంకంగా సుమారు 40వేల ఇళ్ళకు పైగా జనసేన పార్టీ సిద్ధాంతాలను, వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను, పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన ఆవశ్యకతను తెలియజేస్తున్నామని, ప్రతి ఇంట్లో ప్రజాసమస్యల అధ్యయనం చేసి పరిష్కారం కోసం కృషి చేస్తున్నాం అని అన్నారు. 150 వ రోజున నెల్లూరు సిటీలోని ములుముడి బస్టాండ్ నుండి చిన్నబజార్ వరకు ప్రధాన వీధిలో పవనన్న ప్రజాబాట కార్యక్రమం జరుగుతుందని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సిరిమానోత్సవమా? వైఎస్ఆర్సీపీ ఉత్సవమా?

**- జనసేన నాయకులు ఆదాడ మోహనరావు**

**- చారిత్రక భవనాలకు, పురవీధుల్లో.. వైఎస్ఆర్సీపీ విద్యుత్ రంగులు తలపించే వెలుతుర్లా?**

**- ప్రజలకు బురదనీరు ఇస్తూ మీరు ఉత్సవాలు జరుపుకుంటారా?**



**విజయనగరం, (జనస్వరం) :** అమ్మవారి పండుగ, విజయనగరం ఉత్సవాల పేరిట పట్టణంలో వైఎస్ఆర్సీపీ ప్రచార ఆర్భాటమే తప్పా ప్రజలకు మేలు చేసిందేమీ లేదని జనసేనపార్టీ సీనియర్ నాయకులు ఆదాడ మోహనరావు మంగళవారం విడుదల చేసిన ఓ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణములో పలు ప్రధానమైన కూడళ్ళు, చారిత్రక కట్టడాలు అయిన కోట, గంటస్థంభమునకు, మెయిన్ రోడ్, రైల్వే స్టేషన్ రోడ్లో పండుగ, ఉత్సవాల పేరిట వైఎస్సార్సీపీ రంగులతో విద్యుత్ కాంతులతో నింపారే తప్పా! ప్రజల్లో ఆనందాన్ని నింపలేదని, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ముఖ్యంగా ప్రజలకు అవసరమైన మంచినీటికి బదులు, వర్షాలు పడుతున్న సమయంలో ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ వహించకుండా బురదనీరును ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికే చెల్లిందని దుయ్యబట్టారు. ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగపరుస్తూ ప్రజలకు మేలుచేయకుండా ఇటువంటివి చేయడం వల్ల ఖచ్చితంగా తగిన మూల్యం చెల్లించుకోవాల్సిన సమయం దగ్గరలో ఉందని హెచ్చరించారు.

**- జనవాణి కార్యక్రమమును వినియోగించుకోండి**

ప్రజాసమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి ప్రజలకు మేలు చేసేందుకు అవసరమైన పరిష్కార దిశగా అడుగులు వేసే జనవాణి కార్యక్రమం ఈనెల 16వ తేదీ ఉదయం 9 నుండి సాయంత్రం 4గంటల వరకు పార్టీలకు అతీతంగా జరిగే జనవాణి కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ప్రజలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళినా పరిష్కారం కాని సమస్యలపై ఆధారాలతో విజ్ఞప్తులు స్వయంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కి ఇవ్వవచ్చని, వేదిక త్వరలోనే తెలియజేస్తామని అన్నారు.

## పెద్ద అబ్బీపురం గ్రామ రైతులకు న్యాయం చేయాలని ఆమరణ నిరాహార దీక్ష



**ఆత్మకూరు, (జనస్వరం) :** సుమారు రెండు నెలల క్రితం ఏ.ఎస్.పేట మండ లం, పెద్ద అబ్బీపురం గ్రామంలో నాలుగు సంవత్సరాల వయసుగల 96 మామిడి చెట్లను నరికి వేయడం జరిగింది. అంతేకాక రెండు వ్యవసాయ బోర్ల ను ధ్వంసం చేయడం జరిగింది. ఈ అమానుష చర్యను ఖండిస్తూ ఆత్మకూరు జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్థానిక బి.ఎస్.ఆర్ సెంటర్లో రాస్తారోకో నిర్వహిం చడం జరిగింది. రాస్తారోకో సమయంలో స్థానిక పోలీసు అధికారులు వచ్చి, వారం రోజుల లోపల నిందితులను అరెస్టు చేస్తామని హామీ ఇవ్వడం జరిగి ంది. ఇదే విషయాన్ని తిరుపతిలో జరిగిన జనసేన పార్టీకి సంబంధించిన జన వాణి కార్యక్రమంలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి తెలియజేయడం జరిగింది. అధ్యక్షులు వారు వెంటనే తీవ్రంగా స్పందించి ఈ విషయాన్ని రాష్ట్ర డి.జి.పికి రాతపూర్వకంగా తెలియజేసి బాధితులకు న్యాయం చేయాలని, నింది తులను శిక్షించాలని కోరడం జరిగింది. ఈ సంఘటన జరిగి రెండు మాసము లు గడుస్తున్నప్పటికీ నేటి వరకు పోలీస్ అధికారులు ఎవరిని అరెస్టు చేయడం జరగలేదు. ఈ నిర్లక్ష్యానికి నిరసనగా ప్రజాస్వామ్య పద్ధతిలో ఆత్మకూరు జన సేన పార్టీ కార్యాలయంలో బాధితులతో, జనసైనికులతో కలిసి ఆత్మకూరు జన సేన పార్టీ ఇంఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది.

## కరెంట్ ఛార్జీల్లో మళ్ళీ మోసం జరిగింది

### పవనన్న ప్రజాబాటలో జనసేన నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేనపార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 147వ రోజున 49వ డివిజన్ యనమల వారివీధి ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ తిరిగి ప్రజాసమస్యల అధ్యయనం చేసి పరిష్కారం దిశగా పోరాడుతామని ప్రజలకు భరోసా కల్పిం చారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో తిరుగుతుంటే అనేక ఇళ్ళలో ప్రజలు కరెంట్ బిల్లులు చూపించి విపరీతంగా ఎలా పెరిగాయో చూపిస్తున్నారన్నారు. గతేడాది ఓ నెలలో ట్రూ అప్ ఛార్జీల పేరుతో వాడని కరెంటుకి బిల్లులు ఎలా వసూలు చేశారో, ఈ ఏడాది కూడా అదే మోసానికి ప్రభుత్వం పాల్పడుతోందని అన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఇప్ప టికి కూడా నూతన కరెంట్ బిల్లులు ఇంకా తీయలేదని, రోజులు పెరిగితే యూనిట్లు పెరిగి స్లాబ్ మారి అది కూడా సామాన్యులకు భారంగా మారుతోం దని అన్నారు. ఉచితాలను ఎర వేసి పన్నులు, బిల్లుల రూపంలో ప్రజల నడ్డి విరుస్తున్న వైసీపీ ప్రభుత్వానికి ప్రజలందరూ బుద్ధి చెప్పే రోజులు ఎంతో దూరంలో లేవని, ఈ ప్రభుత్వ అసంబద్ధ విధానాలే రేపటి జనసేన పార్టీ గెలుపునకు కొలమానాలని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ నేత చౌళూరు రామకృష్ణ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన జనసేన నాయకులు



**హిందూపురం, (జనస్వరం) :** హిందూపురం నియోజకవర్గంలో రెండు రోజుల క్రితం హత్య గావించబడిన వైసీపీ మాజీ సమన్వయ కర్త చౌళూరు రామకృష్ణ రెడ్డి కుటుంబాన్ని జనసేనపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, హిందూపురం నియోజకవర్గం ఇంచార్జ్ ఆకుల ఉమేష్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశాంతతకు మారుపేరైనా హిందూ పురంలో అధికార పార్టీ నాయకుడు, హిందూపురం మాజీ సమన్వయ కర్త చౌళూరు రామకృష్ణ రెడ్డిని అత్యంత కిరతకంగా హత్యాచేయడాన్ని జనసేనపార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. దీనివెనుక ఎవరి హస్తం ఉన్నా ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి దోషులను కఠినంగా శిక్షించాలని జనసేనపార్టీ తరుపున డిమాండ్ చేయడం జరిగింది. అధికార పార్టీ నాయకులకే ప్రభుత్వం రక్షణ కల్పించకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రమణ, హిదూపురం రూరల్, పట్టణం, చిలమత్తూరు, లేపాక్షి మండలాల అధ్యక్షులు చక్రవర్తి, కోళ్లకుంట శేఖర్, చిన్నా ప్రవీణ్, బాలాజీ గౌడ్, జిల్లా సంయుక్త కార్యదర్శి మొద శివ, నాయకులు అగ్గి శీన, బొంచెరువు భాస్కర్, లింగరాజు, హనుమంతు, మనోహర్, మారుతీ, శేఖర్ కన్నా, లక్ష్మణ్ మూర్తి, సతీష్,రంగనాథ్, ధర్మేంద్ర, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్ మెంట్ లేక కుమారుడి చదువు ఆగిపోయింది



**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేనపార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 148వ రోజున 49వ డివిజన్ ఈద్గామిట్ట డౌన్, చిన్న మసీదు సెంటర్ ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ తిరిగి ప్రజాసమస్యల అధ్యయనం చేసి పరిష్కారం దిశగా పోరాడుతామని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి వద్ద ఓ మహిళ మాట్లాడుతూ డిగ్రీ వరకు చదివిన కుమారున్ని పీజీ చదివిద్దామంటే ఈ ప్రభుత్వం ఫీజు రియంబర్స్ మెంట్‌ని రద్దు చేసిందని, దీంతో కుమారున్ని చదివించే స్థోమత లేక నగరంలోని ఓ బట్టల దుకాణంలో పనికి కుదిర్చినట్టు చెప్తూ ఆవేదన చెందింది. గతంలో వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్ ను జగన్ వచ్చాక జగనన్న వసతి దీవెన అని మార్చి ఇలాంటి తల్లిబిడ్డల నెత్తిన శాపంగా పెట్టారని కేతంరెడ్డి దుయ్యబట్టారు. కరెంట్ బిల్లులను ఇష్టప్రకారం పెంచి, బిల్లు పెరిగిందన్న కారణం కూడా చూపి రేషన్ కార్డులను ఎత్తేసిన సంఘటనలు ఉన్నాయని, రేషన్ కార్డులు ఎత్తేసి డిగ్రీ, ఇంజినీరింగ్ వంటి చదువులు చదివే వారికి కూడా ఫీజు రీయింబర్స్ మెంట్ ని వైసీపీ ప్రభుత్వం ఎత్తేసిందని అన్నారు. పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అయితేనే ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితుల్లో మార్పులు వస్తాయని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాసేవ కోసం పదవులిస్తే.. మచ్చ తెస్తున్నారు వైసీపీ మంత్రులు

- మంత్రి రోజా కౌంటర్లు తెరిచి మరీ దర్శనం టిక్కెట్లు అమ్ముకుంటున్నారు
- మంత్రి ప్రోటోకాల్ దర్శనం వివరాలు బయటపెట్టాలి
- పవన్ కళ్యాణ్ ప్రశ్నలకు బదులిచ్చే దమ్ము మీకుందా?
- మీడియా సమావేశంలో జనసేన పార్టీ తిరుపతి నగర అధ్యక్షులు రాజారెడ్డి



**తిరుపతి, (జనస్వరం) :** ప్రజలకు సేవ చేయమని పదవులు ఇస్తే మంత్రులు ఆ పదవులకు కళంకం తెచ్చే రీతిన ప్రవర్తిస్తున్నారని దేవుడి సొమ్ము తినడానికి కూడా వెనుకాడడం లేదని జనసేనపార్టీ తిరుపతి నగర అధ్యక్షులు జె.రాజారెడ్డి స్పష్టం చేశారు. జగన్ రెడ్డి మెప్పు కోసం జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మీద విమర్శలు చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారని మండిపడ్డారు. పవన్ కళ్యాణ్ మీద లేనిపోని నిందలు వేస్తే రోడ్ల మీద తిరగనివ్వమని హెచ్చరించారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో పార్టీ నాయకులతో కలసి మీడియా సమావేశం నిర్వహించారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ట్వీట్ల నేపథ్యంలో ఆయనపై మంత్రులు చేసిన విమర్శలను తిప్పికొట్టారు. ఈ సందర్భంగా రాజరెడ్డి మాట్లాడుతూ "రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వైసీపీ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి తెలియచేయాలన్న ఉద్దేశంతో పవన్ కళ్యాణ్ ట్విట్టర్ ద్వారా ప్రశ్నాస్త్రాలు సంధిస్తే.. ఆ ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేని పరిస్థితుల్లో మంత్రులు రోడ్డు మీద పడి వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారు. మంత్రి పదవులు కాపాడుకోవాలంటే ప్రజల మధ్యకు రండి. మీకు ఓట్లు వేసిన ప్రజలకు మంచి చేయండి. అది వదిలి 24 గంటలు పవన్ కళ్యాణ్ జపం చేస్తారేంటి? రాష్ట్ర ప్రజలు పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్న సంగతి మీకు అర్థం అయ్యే మీకు భయం పట్టుకుంది. రాబోయే రోజుల్లో ప్రజలు మిమ్మల్ని రోడ్ల మీద తిరగనిచ్చే పరిస్థితులు లేవన్న సంగతి గుర్తు పెట్టుకోండి. పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడే ముందు వెనకా ముందు చూసుకుని మాట్లాడండి. కొండకు వెళ్ళేది దర్శనం కోసం కాదు మంత్రి రోజా తిరుమల కొండ మీదకు వెళ్లి రాజకీయాలు మాట్లాడుతారు. ఆమె పదే పదే కొండ మీదకు వెళ్లేది దేవుడి దర్శించుకునేందుకు కాదు. దర్శనం టిక్కెట్లు అమ్ముకునేందుకు. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై నగరాల్లో ప్రత్యేక కౌంటర్లు తెరిచి మరీ ప్రోటోకాల్ టిక్కెట్లు అమ్ముకుంటున్నారంట. అమ్మా.. రోజమ్మా ఇంతకీ ఒక్కో ప్రోటోకాల్ టిక్కెట్టు మీరు ఎంతకు అమ్ముకుంటున్నారో సెలవిస్తారా? మీకు దమ్ముంటే ఇప్పటి వరకు మీరు దర్శనం చేయించిన వారి వివరాలు బయటపెట్టగలరా? కౌంటర్ తెరిచి మరీ దర్శనం టిక్కెట్లు వ్యాపారం చేస్తున్న మీరా మాట్లాడేది. మీ నియోజకవర్గం నగరిలో మీకు గడప గడపకు తిరిగే దమ్ముందా? ఐటీ అన్న పదానికి అర్థం తెలియని అమర్నాథ్ ఐటీ శాఖకు మంత్రి. మీకసలు మీ శాఖల గురించి తెలుసా? అధికారంలో ఉన్న పార్టీల మోచేతి నీళ్లు తాగే మీరు పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉంది" అన్నారు. ఆకేపాటి సుభాషిణి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము లేకే మంత్రులు ఇష్టారీతిన నోరు పారేసుకుంటున్నారు. రాష్ట్ర రాజకీయాల్లోనే కాదు దేశ రాజకీయాల్లో కూడా మచ్చలేని ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ అన్నారు. ఈ సమావేశంలో నగర కమిటీ సభ్యులు సుమన్ బాబు, మునస్వామి, బలరామ్, సుమన్, లక్ష్మి, సాయి, పురుషోత్తం, పవన్, ఆదికేశవులు తదితరులు పాల్గొన్నారు.

## బండారు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ర్యాలీ

### గ్రామ యువత జనసేన పార్టీలోకి చేరిక



**కొత్తపేట, (జనస్వరం) :** ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామంలో SC సామాజిక వర్గం నుండి యువకులు గూడపాటి శేఖర్, గూడపాటి రవికుమార్, గూడపాటి శ్రీను, రొక్కాల కోస్టర్, పాలంగి గనిబాబు, పాలంగి శ్రీను, గుడ పాటి చినశేఖర్, దిడ్ల రవి, పొడుగుమాటి నాగు, గూడపాటి సుధాకర్ అలాగే OC సామాజిక వర్గంలో పాటి వీరన్న, ఇండుగుల వెంకట రత్నం, ఈలి వెం కన్న జనసేన పార్టీ ఆశయాలు నచ్చి బండారు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీలో చేరడం జరిగింది. వారి అందరికి శ్రీనివాస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిం చడం జరిగింది. వచ్చే ఎన్నికలలో కొత్తపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ గెలుపు కోసం కృషి చేస్తాం అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చేకూరి కృష్ణంరాజు, ఉపాధ్యక్షులు బండారు బాబి, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ మద్దూరి రామకృష్ణ, బందెల గురవయ్య, బందెల శ్రీను, నరుకుల వీరభద్రం, మెర్ల నాగేశ్వరరావు, నామాల యేసు, తదితర నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

## వరద ముంపు బాధితులకు ఆహారం పంపిణీ

**అనంతపురం, (జనస్వరం) :** జిల్లాలో కురిసిన వర్షానికి అనంతపురము నగరంలోని వరద ముంపుకు గురైన ప్రాంతాలన్నింటిలో జిల్లా అధ్యక్షులు వరుణ్ ఆదేశాలమేరకు నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, నగర ఉపాధ్యక్షులు ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శులు



మేదర వెంకటేష్, దరాజ్ బాష, కార్యదర్శులు విశ్వనాథ్, మురళీ కృష్ణ, సంపత్ సహాయక కార్యదర్శి అశోక్, పవన్ ఆధ్వర్యంలో నిర్విరామంగా వరద నీటి వల్ల నిరాశ్రయులకు దాదాపు 5000 మంది పైచిలుకు ప్రజలకు స్వయంగా వెళ్ళి భోజనాలు వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన కార్యకర్తలు హిద్దు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఇందుకు ముంపు ప్రాంతంలో భోజన సామాగ్రిని పెట్టుకొని సప్లై చేయడానికి తన ట్రాక్టర్ ను నగర సహాయక కార్యదర్శి రమణ ఇచ్చి సహకరించారు.

## జనసేనానిపై వైసిపి మంత్రులు వ్యాఖ్యలకు సిజి రాజశేఖర్ కౌంటర్



**పత్తికొండ, (జనస్వరం) :** జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ట్వీట్టర్లో రాష్ట్రంలో జరగవలసిన అభివృద్ధి గురించి జరుగుతున్న అవినీతి గురించి మాట్లాడితే గుమ్మడి కాయలు దొంగ ఎవరంటే భుజాల తడుముకున్నట్లుగా మంత్రి రోజా, అంబటి రాంబాబు, గుడివాడ అమర్నాథ్ మరియు వైసీపీ తదితర నాయకులు మీరందరూ భుజాలు తడుముకుంటున్నారని పత్తికొండ నియోజకవర్గం నాయ కులు సిజి రాజశేఖర్ అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అవినీతిపై మా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గళమెత్తితే గొంతు తెగిన మేకలా వైసీపీ మంత్రులు అరుస్తున్నారని చూస్తూ చూస్తూ మూడుసంవత్సరాలు కాలంగడిచిపోయిన పోల వరం ప్రోజెక్టు పూర్తి చేయలేకపోయినందుకు సిగ్గు పడకుండా పవన్ కళ్యాణ్ ని అవమానకరంగా మాట్లాడం మంచి పద్ధతి కాదని రాష్ట్ర భవిష్యత్ గురించి ఆలోచించేవారే అయితే మీ నాయకుడి పోలవరం పూర్తిచేసి మాట్లాడమని సవాల్ విసిరారు. రాజధాని పూర్తి చేయలేని నాయకుడిగా మీ నాయకుడు చరిత్రలో మిగిలి పోతారని ఆంధ్రులు హక్కు అయిన మోదికి మోకరిల్లి ప్రత్యేక హొదా మాట మరచి రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేశారన్నారు. రాష్ట్రానికి అభి వృద్ధి చేయలేక రాజధాని అమరావతిని అభివృద్ధి పరచలేక వికేంద్రీకరణ పేరు తో మూడు రాజధానిలో అంటూ రాయలసీమ కోస్తా ఉత్తరాంధ్ర ప్రజలు మధ్య చిచ్చురేపే ప్రయత్నం చేస్తున్నారు కనీసం మూడు రాజధాని అంశం పైన కూడా మీకు చిత్తశుద్ధి లేదని మాకు అర్థమైంది. ఎందుకంటే హైకోర్టులో జడ్జిమెంట్ వచ్చిన తర్వాత తక్షణమే మీరు సుప్రీంకోర్టుకు ఎందుకు వెళ్లలేదు. ఈరోజు మూడు రాజధానులు అంశం సుప్రీంకోర్టులో పెండింగ్లో ఉంది. మీరు కేవలం రాజకీయ కోణంలో మీ పార్టీ మనవడు కోసం ప్రయత్నం చేస్తున్న రాజకీయ వికట క్రీడ అని రాష్ట్ర ప్రజలకు మాకు అర్థమైంది. అభివృద్ధి అంటే హైకోర్టు పాలన బిల్డింగు కాదు ముఖ్యంగా రాయలసీమ ఉత్తరాంధ్ర ప్రజలకు తాగునీరు, సాగునీరు కావాలి. ఈ ప్రాంతం నుంచి ఉపాధి లేక ప్రజలు ఇతర రాష్ట్రాలకు వలస పోతున్నారు. వలసలు ఆపాలి. ఈ ప్రాంత ప్రజలకు శాశ్వత ఉపాధి కల్పించాలి. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక ఉత్తరాంధ్ర రాయలసీమలో ఎన్ని పరిశ్రమలు తెచ్చారు. ఎన్ని ప్రాజెక్ట్ కంప్లీట్ చేశారని మేము సూటిగా ప్రశ్నిస్తాం. ఇంకా మీరు చెప్పే కల్లిబెల్లి మాటలు నమ్మే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరని మీకు అర్థమైంది. మీ అస్మతను కప్పిపుచ్చుకునే కోసం నీతి నిజాయితీ నిబద్ధత మారుపేరైన జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మీద అక్కసు వెళ్లగక్కుతూ ప్రజలు నమ్మించాలని చూస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు అని తెలుసుకోండి. అలాగే ఏ పార్టీలో ఉంటే ఆ నాయకుడి మెప్పు పొందడానికి రోజా హద్దు అదుపులేని విమర్శలు చేస్తుందని హొదాలో ఉండి దిగజారు విమర్శలు చేయడం ఎంత సిగ్గు చేటో ఆలోచించుకోవాలని సిజి రాజశేఖర్ విమర్శలు చేశారు.

## దివ్యాంగులకు నిబంధనలా..! ఇదెక్కడి అన్యాయం

### జనసేన నాయకులు గోగన ఆదిశేషు



**బాపట్ల, (జనస్వరం) :** గుంటూరు జిల్లా బాపట్ల జనసేన పార్టీ కార్యాలయంలో జనసేనపార్టీ దివ్యాంగుల జనసైనికులు గోగన ఆదిశేషు మాట్లాడుతూ సీఎం ఐదు రోజుల క్రితం కొత్త జీవో తీసుకొచ్చి దివ్యాంగుల మూడు చక్రాల మోటార్ వాహనాలు ఇస్తానని చెబుతూ, దివ్యాంగుల అందరిలో ఎస్సీ ఎస్టీలుగా కులమతాలు విభజిస్తూ ఉన్నాడు. పదో తరగతి పాస్ అవ్వాలని, పాత బండి ఉంటే కొత్త బండి ఇవ్వనని 45 సంవత్సరాలు దాటిన వారికి ఇవ్వనని తెలిపారు. ఈ నిబంధనలను వెంటనే తీసివేయాలని దివ్యాంగుల అందరికీ సమానంగా ఇవ్వాలని జగన్మోహన్ రెడ్డికి జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు డిమాండ్ చేయడమైనది ఈ కార్యక్రమంలో కంది వెంకటరెడ్డి, ఘంటా నాగమల్లేశ్వర రావుతదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన జనసైనికులను పరామర్శ



**విజయవాడ, (జనస్వరం) :** విజయవాడ రూరల్ మండలం, కొత్తూరు తాడేపల్లి గ్రామంలో మండల నాయకులు కొలిమర్ల సుబ్బారావుకు ఇటీవల ప్రమాదం జరిగింది. అలాగే భాను ప్రకాష్ తండ్రి భూక్యా వెంకటేశ్వరావు మంణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మైలవరం జనసేనపార్టీ ఇంఛార్జ్ అక్కల రామ్మోహన్ రావు వారిని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే వారి కుటుంబాలకు జనసేనపార్టీ అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు పోలిశెటి నాగబాబు, గర్నీపూడి శివ, గంపా కాళీ, కాలుగురు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపు బాధితులకు సాయం అందించాలి

### రాప్తాడు ఇంఛార్జ్ పవన్ కుమార్

**రాప్తాడు, (జనస్వరం) :** రాప్తాడు నియోజకవర్గంలోని అనంతపురం రూరల్ మండలంలోని హమాలిని కాలనీ, ఆదర్శనగర్, జాకీర్ కొటాల్, దండోరా కాలనీలో ముంపుకు గురైన ప్రాంతాలలో వర్షం పడుతున్న లెక్కచేయకుండా రాప్తాడు నియోజకవర్గ ఇంచార్జ్ సాకే పవన్ కుమార్ ముంపుకు గురైన ప్రాంతాలను సందర్శించారు. గత మూడు రోజుల నుంచి ఎడతెరపని వర్షాలతో అక్కడి ప్రజలు, ఆహారం కోసం ఇబ్బందులు పడుతూ బయటకు రాలేని పరిస్థితిలతో ఉన్నారు. వారికోసం తన వంతు సాయంగా అక్కడ ప్రజలకు, చిన్నపిల్లలకు బ్రెడ్ ప్యాకెట్లను అందించడం జరిగింది. అలాగే ప్రభుత్వం వెంటనే ఇక్కడ ముంపుకు గురైన ప్రజలకు తక్షణ సాయంగా కుటుంబానికి 5000 వేల రూపాయలు నుండి 10000 వేల రూపాయలు సాయంగా ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. అలా ఇవ్వలేని పక్షంలో ప్రభుత్వంపై జనసేన కార్యకర్తలందరు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటేష్, రాయల్ నరేష్, నాగార్జున, సూరి, వీరేష్ కాలనీ వాసులు నవీన్ రమేష్, బాబు, అంజి, తదితరులు పాల్గొన్నారు.



## రాయచోటి నుండి సుండుపల్లి మీదగా ఆర్టీసి బస్సులు నిర్ణీత సమయాల్లో నడపాలి



**రాయచోటి, (జనస్వరం) :** అన్నమయ్య జిల్లా రాయచోటి జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ మాట్లాడుతూ రాయచోటి నుంచి సుండుపల్లి మీదుగా రాయవరం, పించ, సానిపాయి, రాజంపేట తదితర గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళే ప్రయాణికులకు అసౌకర్యంగా ఉన్న ఆర్ టి సి బస్ సర్వీసులు ప్రయాణికులకు అనుకూలమైన సమయాల్లో, ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం, పాలకులు, సంబంధిత శాఖ అధికారులు తక్షణమే యుద్ధప్రాతిపదికన స్పందించి చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా స్కూల్, కాలేజి వెళ్ళే విద్యార్థినీ విద్యార్థులకు సౌకర్యార్థంగా బస్ స్టాప్ లు ఉండాలని అలాగే సుండుపల్లి మండల కేంద్రంలో నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాన్ని గుర్తించి వందల వేల మంది ప్రజలు రాజంపేట, పీలేరు, తిరుపతి అలా దూరప్రయాణాలు చేసే ప్రయాణికులు అవసరాలను దృష్టిలో పెట్టుకుని బస్ షెల్టర్ వద్ద మహిళలను, వృద్ధులను, విద్యార్థిని, విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వీడి సంబంధిత శాఖ అధికారులు మరుగుదొడ్లు వెంటనే ఏర్పాటు చేయాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షైక్ రియాజ్ పాల్గొన్నారు.

## రోడ్లు వేయండి.. ప్రజల ప్రాణాలు కాపాడండి

### పాలకొండ జనసేన నాయకులు



**పాలకొండ, (జనస్వరం) :** పాలకొండ జనసేన పార్టీ ఆధ్వర్యంలో రోడ్లు వేయండి – ప్రజల ప్రాణాలు కాపాడండి అనే నినాదంతో పాలకొండ నుంచి ఉంగరాడా మెట్ట వరకు పాదయాత్రను మొదలుపెట్టారు. అక్కడి నుండి రాజాం నియోజకవర్గ జనసేనపార్టీ నాయకులుఎన్ని రాజు ఆధ్వర్యంలో ఈ రోజు జరుగుతున్న మహా పాదయాత్రకు సంఘీభావంగా పాలకొండ నుండి జనసేనపార్టీ నాయకులు పాలకొండ నుంచి పాదయాత్రగా బయలుదేరుకుంటూ మహా పాదయాత్రలో కలిసి పాదయాత్ర కొనసాగించారు. మార్గమధ్యలో రోడ్డు గుంతలు ఎక్కువగా ఉండడం వల్ల ఒక ఆటో బోల్తా పడటం చూసి రక్షణ చర్యలు తీసుకోవడం జరిగింది. గత వారం రోజులు వ్యవధిలో చాలామంది ఈ రోడ్డు పాలిటపడి క్షతగాత్రులయ్యారు. మార్గమధ్యంలో కనబడుతున్న ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం తీరును ఎండ కట్టి తెలియజేయడం జరిగింది. ఈ పాదయాత్రలో పాలకొండ జనసేనపార్టీ నుండి ప్రశాంత్ పొరెడ్డి, పొట్నూర్ రమేష్, కడగల హరికృష్ణ, వాసు శంకర్, అఖిల్, అప్పన్న తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## వైసీపీకి అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత లేదు

- గజ్జెహాళ్లిలో జనసేనపార్టీ జెండా ఆవిష్కరణ
- జనసేన ఆలూరు ఇంఛార్జ్ వెంకప్ప

**ఆలూరు, (జనస్వరం) :** వైసీపీ నాయకులకు అభివృద్ధి గురించి మాట్లాడే హక్కు లేదని జనసేనపార్టీ ఆలూరు ఇంఛార్జ్ తెర్నేకల్ వెంకప్ప స్పష్టం చేశారు. గ్రామ పంచాయితీల నిధులు మింగారని, ఒక్క పంచాయితీలో సిమెంటు బస్తా, ఒక్క ఇటుక వేసిన పాపాన పోలేదన్నారు. ఒక్క అవకాశం ఇస్తే వైసీపీ నాయకులు నమ్మించి నట్టేట ముంచారని గ్రామాల్లో పెద్దలు వాపోతున్నారని తెలిపారు. ఆలూరు నియోజకవర్గం, హొళగుంద మండల పరిధిలోని గజ్జెహాళ్ళి గ్రామంలో జనసేనపార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిండు మనసులో జనసేనపార్టీని ఆవిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హొళగుంద జనసేన నాయకులు అశోక్, వీరేష్, జలాల్, గంగాధర, హరున్ భాష, ఉరుకుందు, బ్రహ్మయ్య గ్రామానికి చెందిన జనసైనికులు పాల్గొన్నారు.

# భూతు మంత్రుల్లారా ఖబడ్ధార్..?

- సమస్యలపై ప్రశ్నిస్తే.. సమాధానం ప్యాకేజినా..?
- అభివృద్ధి చేయడం చేతకాని మంత్రి పదవులు అవసరమా..?
- దేశంలో తిట్ల శాఖలు బూతు శాఖలు కలిగిన ఏకైక రాష్ట్ర ప్రభుత్వం
- జనసేన పార్టీ రాష్ట్ర మహిళ సాధికార ఛైర్మన్ ఎమ్మిగనూరు ఇంచార్జి రేఖగౌడ్




**ఎమ్మిగనూరు, (జనస్వరం) :** రాష్ట్రంలో సమస్యలు విలయతాండవం చేస్తుంటే ప్రజల్లోకి వెళ్లి ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన వైఎస్సార్ సీపీ రాష్ట్ర మంత్రులు భారత రాజ్యాంగాన్ని విస్మరించేలా రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేసేలా దేశంలో ఎక్కడ లేని విధంగా ఆంధ్ర రాష్ట్రంలో ప్రత్యేక తిట్ల శాఖలు భూతు శాఖలు ఏర్పాటు చేసుకొని బటన్ నొక్కే ముఖ్యమంత్రిని పొగడ్తలతో అభివృద్ధి చేయమని అడిగే ప్రతిపక్ష నాయకులను తిట్లతో కాలయాపన చేసే భజన మంత్రి పదవులు శాశ్వతం కాదని నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని జనసేనపార్టీ రాష్ట్ర మహిళ సాధికార చైర్మన్, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జి రేఖగౌడ్ పలు విమర్శలతో రాష్ట్ర మంత్రులను హెచ్చరించారు. పార్టీ రంగులతో హంగులు ఆర్భాటాలు చేస్తూ ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడంలో గొప్పలు చెప్పుకొనే మీరు జనసేన అధినేతను విమర్శిండం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. బటన్ నొక్కి అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం గర్జన పేరుతో సభలు నిర్వహిస్తే ఎవరికి ఉపయోగమని అధినేత పవన్ కల్యాణ్ ప్రశ్నిస్తే సమాధానం చెప్పడానికి చేతకాని ప్యాకేజి బూతు మంత్రులు వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని ఒక్కో బూతు మంత్రికి ఒక్కో చరిత్ర వుందని మీ రాజకీయ చరిత్రలపై విమర్శలు చేస్తే తట్టుకోలేరంటూ నిప్పులు చెరిగారు. అవగాహనలేని శాఖల్లో ఏమి చెయ్యాలో తెలియక బూతులే ప్రధాన ఎజెండగా పెట్టుకొని తిట్ల శాఖలలో కొనసాగుతూ ఎవరిని మెప్పిస్తున్నారని చేతనైతే మీకు కేటాయించిన శాఖల్లో నెలకొన్న సమస్యల సాధన కోసం కృషిచేయాలని హితవుపలికారు.

## కంటి చూపు కోల్పోయిన గట్టి సుబ్బారావుకి ఆర్థిక సాయం



**తాడేపల్లిగూడెం, (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో రత్నా పిల్లా (తెలంగాణ వీర మహిళా వైస్ చైర్ పర్సన్, టీం సైనిక (గ్రూప్ అడ్మిన్), గట్టి శ్రీను దండగర్ర గ్రామ ఇండియన్ ఆర్మీ సోల్జర్స్ ల సంయుక్త ఆధ్వర్యంలో దండగర్ర గ్రామం (తాడేపల్లిగూడెం, ఎంఓ, ప.గో.జిల్లా) సెరిబ్రల్ టీబీ వ్యాధితో కంటి చూపు కోల్పోయిన గట్టి సుబ్బారావుకి చికిత్స నిమిత్తం జనసేనపార్టీ తరుపున రూ.53,700లు ఆర్థిక సాయం అందించారు. ఈ సహాయంలో ముఖ్యంగా దేశ రక్షణ తోబాటు సమాజ సేవకు కూడా మేము సైతం అంటూ దండగర్ర గ్రామ ఇండియన్ ఆర్మీ సోల్జర్స్ ముందుకు వచ్చి ఆర్ఎస్ రూ.30,000లను, గట్టి శ్రీను, రత్నా పిల్లా ఆధ్వర్యంలో ఆర్ఎస్ 23,700లను మొత్తం ఆర్ఎస్ 53,700 సంయుక్తంగా కలిసి అందజేసారు. దీనికి టీం సైనిక (మారిశెట్టి అజయ్ బాబు యువసేన), దండగర్ర జేఎస్పీ టీం, ఆరుగొలను జేఎస్పీ టీం, జన సైనికులు, వీర మహిళలు తమ సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో జేఎస్పీ గ్లోబల్ టీం సభ్యురాలు కూడా అయిన రత్నా పిల్లాని, ఆమెతో బాటు పాల్గొన్న సభ్యులు అందరికీ బొలిశెట్టి శ్రీనివాస్, మారి శెట్టి అజయ్ బాబు, టీం సైనిక నుండి అమీర్ ఖాన్, జేఎస్పీ గ్లోబల్ టీం నుండి సురేష్ వరికూటి, పాపోలు అప్పారావు, సాయి కృష్ణ తేజ అభినందించారు. ఈ కార్యక్రమంలో రత్నా పిల్లా, గట్టి శ్రీనుతో బాటు జన సైనికులు మద్ది సోంబాబు, బందిల కృష్ణారావు, గట్టి శ్రీను, గిద్దా దుర్గారావు,మద్ది సోములు, మద్ది సాయి సుధీర్, గోకా నాగార్జున, యడ్లపల్లి నాగుబాబు, మద్ది సాయి సుమంత్, సురపరెడ్డి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన అధినేతపై వైసిపి మంత్రులు చేసిన వ్యాఖ్యలకు కౌంటర్

**పిఠాపురం, (జనస్వరం) :** జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో జరగవలసిన అభివృద్ధి గురించి జరుగుతున్న అవినీతి గురించి మాట్లాడితే గుమ్మడి కాయలు దొంగ ఎవరంటే భుజాల తడుముకున్నట్లుగా మంత్రి రోజా, అంబటి రాంబాబు, ఐటీశాఖ మంత్రి భుజాలు తడుముకుంటున్నారని పిఠాపురం నియోజవర్గ జనసేనపార్టీ ఇంఛార్జ్ మాకినీడి శేషుకుమారి మీడియాలో మండిపడ్డారు. ఆంధ్ర రాష్ట్రంలో జరుగుతున్న అవినీతిపై మా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గళమెత్తితే గొంతు తెగిన మేకలా వైసీపీ మంత్రులు అరుస్తున్నారని చూస్తూ చూస్తూ మూడుసంవత్సరాలు కాలం గడిచిపోయిన పోలవరం ప్రోజెక్టు పూర్తి చేయలేకపోయినందుకు సిగ్గు పడకుండా పవన్ కళ్యాణ్‌ని అవమానకరంగా మాట్లాడడం మంచి పద్ధతి కాదని రాష్ట్ర భవిష్యత్ గురించి ఆలోచించేవారే అయితే మీ నాయకుడి పోలవరం పూర్తి చేసి మాట్లాడమని సవాల్ విసిరారు. రాజధాని పూర్తి చేయలేని నాయకుడిగా మీ నాయకుడు చరిత్రలో మిగిలిపోతారని, ఆంధ్రులు హక్కు అయిన మోదికి మోకరిల్లి ప్రత్యేక హోదా మాట మరచి రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేశారన్నారు. ఏ పార్టీలో ఉంటే ఆ నాయకుడి మెప్పు పొందడానికి రోజా హద్దు అదుపులేని విమర్శాలు చేస్తుందని హోదాలో ఉండి దిగజారు విమర్శలు చేయడం ఎంత సిగ్గు చేటో ఆలోచించుకోవాలని ఆమె ఘాటైన వ్యాఖ్యలు చేసారు.



## ఎమ్మెల్సీ ఓటర్లు నమోదుపై దృష్టి సారించాలి

**ఎమ్మిగనూరు, (జనస్వరం) :** రాష్ట్రంలో త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల ఓటర్ల నమోదు పై అధికారులు ఓటర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నమోదు చేసుకోవాలని జనసేన నాయకులు రాహుల్ సాగర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రాహుల్ సాగర్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయని పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించుకోవాలని సూచించారు. అదేవిధంగా 18 ఏళ్ల నిండిన కొత్త ఓటర్లను కూడా చేర్పించాలని వివరించారు. ఓటర్ల జాబితా నుంచి తొలగించిన వారిని కూడా జాబితాలో నమోదు చేయించాలని కోరారు.



## విశాఖపట్నంలో జనవాణిని జయప్రదం చేయండి



**విశాఖపట్నం, (జనస్వరం) :** పెందుర్తి నియోజకవర్గం, 88 వార్డ్, నరవ గ్రామం జనసేన పార్టీ నాయకులు వబ్బిన జనార్ధన శ్రీకాంత్ మాట్లాడుతూ జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటన భాగంగా ఈ నెల 16 వ తేదీన ఆదివారం జనసేన పార్టీ ప్రతిష్టాత్మంగా ప్రారంభించిన జనవాణి కార్యక్రమమును అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో విశాఖపట్నంలో చేయడం జరుగుతుందని, పాలకవర్గ నాయకులు చేస్తున్న నూతన పాలసీలు వలన ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు, ప్రజలు సుదీర్ఘంగా చాలా సమస్యలతో బాధపడుతున్నారు వాటిని ప్రభుత్వ దృష్టికి తీసు కుని వెళ్ళిన వారి సమస్యను పెడచెవునీ పెడుతున్నారు, గ్రామస్థాయి లో రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, ఆర్థిక బలం ఉన్న వ్యక్తు లు, వలన పేద ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పు డున్న పరిస్థితుల్లో వారిని ఓదార్చే వారి సమస్యపై పరిష్కార మార్గంగా తీసుకెళ్లే నాయకులు చాలా అరుదుగా ఉన్నారు కానీ ఈ సమస్య లన్నిటికీ పరిష్కార మార్గం మన రెండు తెలుగు రాష్ట్రాల్లో ఒక్క పవన్ కళ్యాణ్ గళం మాత్రమే అని ప్రజలు నమ్ముతున్నారని ఈ యొక్క కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని మీయొక్క సమస్యల్ని అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లినట్లయితే వాటికి తప్పకుండా పరి ష్కార మార్గం ఉంటుందని, కావున ప్రజలందరూ ఈ జనవాణి కార్య క్రమాన్ని ఉపయోగించుకొని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

# ప్రజాగ్రహంతో కాలగర్భంలో కలిసిపోనున్న వైసీపీ

### గుంటూరు జిల్లా జనసేన నాయకులు



**గుంటూరు, (జనస్వరం) :** వైసీపీ మూడన్నరేళ్లుగా సాగిస్తున్న అరాచక, అవినీతి పాలనతో ప్రజలు విసిగివేసారిపోయి ఉన్నారని, ప్రజల గుండెల్లో నుంచి పెల్లుబికుతున్న ఆగ్రహంతో వైసీపీ ప్రభుత్వం కాలగర్భంలో కలిసిపోనుందని జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు అన్నారు. మూడు రాజధానుల పేరిట రాష్ట్ర ప్రజల మధ్య కుల, మత, ప్రాంతీయ భేదాలు సృష్టించి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్న వైసీపీ నేతల మాటల్ని ప్రజలు పట్టించుకోవద్దని పిలుపునిచ్చారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ ఉత్తరాంధ్రలో తలపెట్టిన గర్జన నేపథ్యంలో పవన్ కళ్యాణ్ సంధించిన ప్రశ్నల్లో ఒక్క ప్రశ్నకు కూడా సమాధానం చెప్పే మగాడు వైసీపీలో ఒక్కడు కూడా లేడా అని ప్రశ్నించారు. తమ అసమర్థతను కప్పి పుచ్చుకునేందుకే పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో మంత్రులు తమ శాఖ ఏమిటో తెలియని దుస్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్ ని అకారణంగా తిట్టే శాఖను మాత్రం జగన్ రెడ్డి అందరికి అప్పచెప్పారని, ఈ శాఖను మాత్రం సక్రమంగా నిర్వహిస్తూ తమ రాజకీయ సమాధిని తామే కట్టుకుంటున్నారన్నారు. ప్రస్తుత మంత్రులుగా ఉన్న రోజా, రజని, అమర్నాధ్ రెడ్డి, స్పీకర్ తమ్మినేని సీతారాం, మాజీ మంత్రులైన అవంతి శ్రీనివాస్, కొడాలి నాని, వెల్లంపల్లి శ్రీనివాస్ లాంటి ఎంతోమంది వైసీపీ నేతలు మొదట్లో సైకిల్ తొక్కిన వాళ్లేనని, వీళ్ళు అంతా చంద్రబాబు సంకలో పెరిగిన నిజమైన దత్తపుత్రులని ధ్వజమెత్తారు. పాడిందే పాట పాసిపళ్ల దాసా అన్నట్లు ఇంకెన్నాళ్లు ప్యాకేజీ అని మొరుగుతారని వైసీపీ నేతలపై గాదె ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనారిటీ నాయకులు షేక్ నాయబ్ కమాల్ మాట్లాడుతూ జనసేన పేరు విన్నా పవన్ కళ్యాణ్ ని తలుచుకున్నా వైసీపీ నేతలకు ఫ్యాన్లు తడిచిపోతున్నాయన్నారు. పరిపాలన గాలికి వదిలేసి ప్రజల మధ్య విద్వేషాల మంటలు రాజేసి అందులో రాజకీయ చలి కాచుకోవాలని చూస్తున్న వైసీపీ నేతల కుట్రలను జనసేన తిప్పికొడుతుందన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలు ఎంతో తెలివిగలవారని, మంచివారని వైసీపీ నేతల ఉచ్చులో వాళ్ళు పడరన్నారు. మంత్రులు ఎంత రెచ్చకొట్టినా ప్రజల నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో మంత్రులకు పిచ్చెక్కి ఏదిపడితే అది మాట్లాడుతున్నారని విమర్శించారు. ముస్లింలను నిలువెల్లా మోసం చేసిన జగన్ కి రానున్న ఎన్నికల్లో ముస్లింల దెబ్బ ఎలా ఉంటదో రుచి చూపిస్తామని నాయబ్ కమాల్ అన్నారు. సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళహరి, ఉపాధ్యక్షులు అడపా మాణిక్యాలరావు, ఇస్లాం బేగ్, బిట్రగుంట మల్లిక, ప్రధాన కార్యదర్శి నారదాసు ప్రసాద్, దాసరి వెంకటేశ్వరరావు, కొర్రపాటి నాగేశ్వరరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య చేసుకున్న కౌలురైతు కుటుంబాన్ని పరామర్శ



**ఆత్మకూరు, (జనస్వరం) :** ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని అనంత సాగరం మండలం సోమశిల గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబాన్ని ఆత్మకూరు నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ పరామర్శించారు. ఈ విషయాన్ని పార్టీ హై కమాండ్ దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబానికి సాయం చేస్తాం అని, పేదలకి ఎపుడు మా మద్దతు ఉంటుందన్నారు. నియోజకవర్గ ఉపాధ్యక్షుడు రవి ఉదయగిరి మాట్లాడుతూ నష్టపోయిన కౌలు రైతులకు పవన్ కళ్యాణ్ లక్ష రూపాయలు 3000 మంది రైతులకి ఇస్తున్నారు అని ఇటువంటి నాయకుడుని ప్రజలు ఆదరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వేణు గుడిపాటి, మండల కార్యనిర్వాహక కార్యదర్శి సత్యాల తిరిపాలు నియోజకవర్గ కో ఆర్డినేటర్ అనిల్ రాయల్, నియోజకవర్గ నాయకులు వంశీ తదితరులు పాల్గొన్నారు.

## గతేడాది వరద బాధిత సాయం నేటికీ ఇవ్వలేదు



**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజక వర్గంలో జనసేనపార్టీ నాయ కులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా జరుగుతున్న పవనన్న ప్రజా బాట కార్యక్రమం 151వ రోజున 49వ డివిజన్ గుండాల సుబ్బారెడ్డి తోట ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ తిరిగిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి అండగా ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ గతేడాది నెల్లూరు నగరాన్ని వరద ఏ విధంగా ముంచెత్తిందో అందరికీ తెలిసిన విషయమే అని అన్నారు. సాక్షాత్తు సీఎం జగన్ రెడ్డి వచ్చి వరద బాధితులకు ఆర్థిక సాయం చేస్తామని హామీ ఇచ్చినా కూడా నగరంలో ఎక్కడా సాయం చేసిన దాఖలాలే లేవన్నారు. ఈ ప్రాంతంలో కొన్ని ఇళ్ళు దెబ్బతింటే ప్రభుత్వం ఆదుకోలేదని, ఒక్కో ఇంటికి 15వేల రూపాయలకు పైగా ఖర్చు పెట్టి బాధితులు మరమ్మతులు చేసుకున్నారని అన్నారు. ఇంటికి 5 వేల రూపాయల సాయం చేయమని నాడు బాధితులు కోరితే 2 వేల రూపాయలు సాయం చేస్తామని వైసీపీ నాయకులు తెలిపారని కానీ ఆ 2వేల రూపాయలు కూడా నేటికీ ఇవ్వలేదని, వైసీపీ ప్రభుత్వ తీరే ఇలా మోసపూరితంగా ఉంటుందని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా నెల్లూరు సిటీలో ఎమ్మెల్యేగా గెలిచేది తామేనని, నెల్లూరు నగరాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెగా అభిమానులు అంటే సమాజ సేవకులు

- అమృత వర్షిని ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం
- రేపు జరగబోవు "మెగా రక్తదాన శిబిరాన్ని" జయప్రదం చేయండి
- రక్తదానం చేద్దాం పుణ్యకార్యంలో పునీతులు అవుదాం
- గుంతకల్ పట్టణ రాష్ట్ర సాయిధరమ్ తేజ యువత అభిమానులు



**గుంతకల్లు, (జనస్వరం) :** అన్నపూర్ణేశ్వరి డొక్కా సీతమ్మ, పద్మభూషణ్ డాక్టర్ మెగాస్టార్ కొణిదెల చిరంజీవి, జనసేనాని పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో మెగా సుప్రీం హీరో సాయిధరమ్ తేజ్ జన్మదిన వారోత్సవాల్లో భాగంగా గుంతకల్ పట్టణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాయిధరమ్ తేజ్ యువత ఆధ్వర్యంలో గుంతకల్ పట్టణం స్థానిక అమృతవర్షిని బాలుర కళ్యాణ ఆశ్రమం నందు అన్నదాన వితరణ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అనంతరం జిల్లా జనసేనపార్టీ కార్యదర్శి వాసగిరి మణికంఠ మాట్లాడుతూ మెగా అభిమానులు అంటే సమాజసేవకులు అనే సరికొత్త నిర్వచనాన్ని తెలుపుతూ గుంతకల్ పట్టణంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న ప్రతి ఒక్క మెగా అభిమానికి అభినందనలు తెలిపారు. మరీ ముఖ్యంగా రేపు గోపి బ్లడ్ బ్యాంకు నందు జరగబోవు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్న పవర్ శేఖర్, టీం శుభాభినందనలు తెలిపి పురప్రజలు, మెగా జనసైన్యం సభ్యులు ఈ పుణ్యకార్యాన్ని జయప్రదం చేయాలని ఆయన ప్రత్యేకంగా కోరారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ మండల, పట్టణ అధ్యక్షులు కురుబ పురుషోత్తం, బండి శేఖర్ రాష్ట్ర సాయి ధరంతేజ్ యువత అధ్యక్షులు పవర్ శేఖర్, గుంతకల్ చిరంజీవి యువత అధ్యక్షుడు పాండు కుమార్, ఆటో రామకృష్ణ, మంజు, అమర్నాథ్, పాపయ్య, ఆటో కృష్ణ, శివ కుమార్, రామకృష్ణ, కొనకొండ్ల శివ, రమేష్ రాజ్, హెచ్ పి సి శేఖర్, ఆటో పాండు, భాష తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటిన గుడివాడ జనసైనికులు



**గుడివాడ, (జనస్వరం) :** పట్టణంలో భిక్షాటన చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వృద్ధుడు అనారోగ్యంతో మరణించడంతో అక్కడ ఉన్న స్థానికులు గుడివాడ పట్టణ జన సైనికులకు తెలియజేయగా వెంటనే స్పందించిన జనసైనికులు పోలీసువారికి వివరాలు తెలియజేసి అంత్యక్రియలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గుడివాడ పట్టణ జనసేన నాయకులు మాచర్ల రామకృష్ణ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని నినాదంతో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో గుడివాడ పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలు చేసుకుంటూ అలాగే ఎంతోమంది అభాగ్యులు అనా రోగ్యంతో చనిపోవడంతో ఆ మృతదేహాలను సాంప్రదాయ పద్ధతిలో అంత్యక్రి యలు చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమనికి నాకు సహకరిస్తున్న నా మిత్రులకు నా టీం సభ్యులకు నా హృదయపూర్వక ధన్యవాదములు తెలియ జేశారు. రక్త సంబంధం లేకున్నా, ఎన్నో సంవత్సరాల నుంచి ఆ వృద్ధుడికి ఆహారం అందిస్తూ అదే చేత్తో అంత్యక్రియలు చేయడం చాలా బాధగా ఉందని ఏనాటి రుణ బంధమో ఒక కొడుకుగా బాధ్యత తీసుకుని ఆ వృద్ధుడుకు తమ సాంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు చేసి ఆత్మకి శాంతి చేకూరాలని భగవం తుని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ముస్లిం మైనారిటి నాయకులు షేక్ కరీం, అయ్యప్ప, జగ దీష్, సురేష్, అంజి, జన సైనికులు పాల్గొన్నారు.

## నరవరెల్లి కాలనీలో ప్రజలకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి

**పెందుర్తి, (జనస్వరం) :** నరవ గ్రామం, 88 వార్డ్, రెల్లి కాలనీలో ప్రజలకు మౌలిక సదుపాయాలు వీధిలైట్లు లేకపోవడం, డ్రైనేజీ క్లీనింగ్ చేయకపోవడం వలన సుమారు 50 కుటుంబాలు తీవ్ర ఇబ్బంది గురవుతున్నారని సచివాలయం సిబ్బందికి వినత పత్రం ఇవ్వడంతో పాటు కాలనీ ప్రజలతో జనసేనపార్టీ నాయకులు నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. స్థానిక నాయకులు గళ్ళ శ్రీనివాసరావు మాట్లాడుతూ గొప్పలు చెప్పు కునే ఈ ప్రభుత్వం రెల్లి కులస్తులకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం లేదని, అధికారులకు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన ఫలితం శూన్యమని, అధికారులు సమాధానం చెబుతూ మా కింద వర్కర్స్ లేరు క్లీన్ చేయడానికి, వీధిలైట్లు వేద్దామంటే నిధులు లేవని సమాధానం చెబుతున్నారని, అధికారులు ఇలా మాట్లాడితే ప్రజలు ఇంకెవరికి చెప్పుకోవాలని ఇలాంటి ప్రభుత్వాలు మనకు అవసరమా అని మాట్లాడారు. స్థానిక నాయకులు వబ్బిన జనార్దన శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ కాలనీలో సుమారు 50 కుటుంబాలు కొన్ని దశాబ్దాల కాలం నుండి నివసిస్తున్నారని, కనీసం వీధిలైట్లు ఏర్పాటు, మురికి నీటిని క్లీన్ చేయలేని ఈ ప్రభుత్వాలు ఎందుకని, కాలనీ ప్రజలు కొన్ని సంవత్సరాల నుంచి సచివాలయ అధికారులకు సమస్య కోసం మొరపెట్టుకున్న ప్రజలకు కాళ్లు చెప్పులు అరిగాయి గాని సమస్యకు పరిష్కారం మాత్రం చూపడం లేదని, ఈ రెల్లి కాలనీ ప్రజలతో ఓట్లు వేయించుకొని గెలిచిన పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజు, కార్పొరేటర్ మొల్లి ముత్యాల నాయుడు వీధిలైట్లు ఏర్పాటు చేయలేని వారికి మీకు పదవులు ఎందుకని మీరు మీ పదవులకు రాజీనామా చేసి ప్రజల వైపు నిలబడాలని డిమాండ్ చేస్తున్నామని, మీడియా ప్రతినిధులు కూడా రెల్లి కాలనీ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్లి వారి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాడీ పెంటారావు, శ్రీను, కాలనీ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# కేతంరెడ్డి వినోద్ రెడ్డికి బ్రహ్మరథం పట్టిన చిన్నబజారు వ్యాపారస్తులు

- ఘనంగా జరిగిన 150వ రోజు పవనన్న ప్రజాబాట
- ములుముడి బస్టాండ్ నుండి చిన్న బజారు మీదుగా పెద్దబజారు వరకు ప్రధాన వీధిలో జనసైనికుల ర్యాలీ
- అడుగడుగునా కేతంరెడ్డికి పూల మాలలు, శాలువాలు కప్పుతూ స్వాగతం పలికిన వ్యాపారులు



**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 150వ రోజున ములుముడి బస్టాండ్ నుండి పెద్దబజారు వరకు ప్రధాన వీధిలో ఘనంగా జరిగింది. వందలాది మంది కార్యకర్తలు తీన్మార్ డప్పులు, బాణాసంచా మధ్య ఉత్సాహంతో కేతంరెడ్డి వినోద్ రెడ్డికి పూలమాలలు, శాలువాలు కప్పి సత్కరించారు. కార్యక్రమం సాగుతున్నంత సేపు పలు దుకాణాల నుండి పలువురు వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బయటకి వచ్చి తమ మద్దతు తెల్పుతూ కేతంరెడ్డిని సత్కరిస్తూ నెల్లూరు సిటీకి కాబోయే ఎమ్మెల్యేగా గెలిపిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేనపార్టీని అపూర్వంగా ఆదరిస్తున్న ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. 150 రోజుల క్రితం పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలనే దృఢ సంకల్పంతో ప్రారంభమైన పవనన్న ప్రజాబాట నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతూ ఇప్పటికి నియోజకవర్గంలో 40వేల పైగా ఇళ్ళకు చేరువ కావడం ఆనందంగా ఉందన్నారు. చిన్న బజారు, పెద్దబజారు వ్యాపారస్తులు స్వచ్ఛందంగా చూపిన ఆప్యాయత నూతన ఉత్సాహాన్ని నింపిందన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా నెల్లూరు సిటీలో గెలిచేది తామేనని, ప్రతిఒక్కరికీ అండగా నిలుస్తామన్నారు. ప్రజలందరి ఆశీస్సులతో నియోజకవర్గంలో ఏ ఒక్క ఇంటిని కూడా విస్మరించకుండా 365 రోజులు దాటినా కూడా ఆగకుండా పవనన్న ప్రజాబాట కొనసాగుతుందని కేతంరెడ్డి వినోద్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ నాయకులు పావుజేన్ని చంద్రశేఖర్ రెడ్డి, కాకు మురళి రెడ్డి, ఉడాలి సూర్యనారాయణ, మూడూరి కనకేశ్వర్ రావు, కార్తిక్, శ్రీకాంత్, మన్నెపల్లి వినయ్ కుమార్, వరప్రసాద్, సుజన్ సింగ్, యువరాజ్, హేమంత్ రాయల్, కుక్క ప్రభాకర్, జాఫర్, జీవన్, వెంకటేశ్వర్లు, చిన్న, దిలీప్, బలరాం రాజా, వీరమహిళలు శిరీష రెడ్డి, సృజన, సునంద, ఝాన్సీ, మేరీ, ప్రీతి, అనూష, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.